మనం హైదరాబాద్
గురువారం | 4 | జనవరి | 2018 | పేజీలు : 16



అయ్యప్ప సొసైటీ జంక్షన్ వద్ద అండర్ పాస్ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

23 వేల కోట్లతో ఎస్ఆర్‌డీపీ..!

2 లో..

- వివిధ దశల్లో రూ.3200కోట్ల అభివృద్ధి పనులు
- నగర అభివృద్ధికి జవాబుదారితనంతో పని చేస్తున్నాం
- మున్సిపల్,ఐటీ శాఖామంత్రి కేటీఆర్
- ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్‌కు త్వరలో శంకుస్థాపన
- లక్ష బెడ్‌రూంలకు బాండ్లు, నిధులు సేకరణ
- నగరానికి ఓడీఎఫ్ ముకుటంపై కేటీఆర్ హర్షం

రూ.2900 కోట్లు మంజూరు..

ఇందిరాపార్క్ నుంచి వీఎస్టీ ఎలివేటెడ్ కారిడార్
రూ. 426 కోట్లు - సెప్టెంబర్ 2019

సైబర్‌టవర్ ఎలివేటెడ్ రోటరీ
రూ. 225 కోట్లు - సెప్టెంబర్ 2019

రేతిబౌలీ నానల్ నగర్ ఫ్లైఓవర్
రూ. 175 కోట్లు - డిసెంబర్ 2019

శిల్పా లేఅవుట్ నుంచి గచ్చిబౌలి ఫ్లైఓవర్
రూ. 330 కోట్లు - డిసెంబర్ 2019

అంబర్‌పేట్ 6 నెంబర్ ఫ్లైఓవర్
రూ. 270 కోట్లు - సెప్టెంబర్ 2019

ఖాజాగూడ టన్నెల్ మరియు కృత్రిమ కారిడార్
రూ. 1500 కోట్లు - డిసెంబర్ 2019



మెండ్ స్పేస్ అండర్‌పాస్	మార్చి 2018
మైండ్ స్పేస్ ఫ్లైఓవర్	జూన్ 2018
బయో డైవర్సిటీ ఫ్లైఓవర్	మార్చి 2019
రాజీవ్ గాంధీ స్టాచ్యు	డిసెంబర్ 2018

ఎల్‌బీనగర్ కారిడార్ - 448 కోట్లు

చింతలకుంటా అండర్‌పాస్	మార్చి 2018
కామినేనీ ఎడమైవైపు ఫ్లైఓవర్	జూన్ 2018
ఎల్‌బీనగర్ ఎడమవైపు ఫ్లైఓవర్	సెప్టెంబర్ 2018
ఎల్‌బీనగర్ ఎడమ అండర్‌పాస్	డిసెంబర్ 2018
బెరామల్‌గూడ ఫ్లైఓవర్	మార్చి 2019
ఎల్‌బీనగర్ కుడివైపు ఫ్లైఓవర్	మార్చి 2019
కామినేని కుడివైపు ఫ్లైఓవర్	మార్చి 2019
దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్	మార్చి 2019
ఎలివేటెడ్ కారిడార్	మార్చి 2019
షేక్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్జ్	జూన్ 2019
కొత్తగూడ గ్రేడర్ వేరువేరు	జూన్ 2019
బాలానగర్ గ్రేడ్ సెపరేటర్	సెప్టెంబర్ 2019
ఓవైసీ ఆస్పత్రి మరియు బహదూర్‌పుర్జా	జూన్ 2019

2 నెలల్లో శివారు ప్రాంతాలకు తాగు నీరు..!

- జలమండలి ఎండీ దానకిషోర్ వెల్లడి
- హడ్కో, ఓఆర్ఆర్ పైప్‌లైన్ ప్రాజెక్టులపై సమీక్ష
- గడువులోగా ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలి
- అధికారులకు, నిర్వహణ సంస్థలకు ఆదేశం

హైదరాబాద్ సిటీ, జనవరి 3(మనం న్యూస్): నగర శివారు మున్సిపల్ సర్కిళ్లు, ఓఆర్ఆర్ గ్రామాలకు 2నెలల్లో తాగునీటిని అందిస్తామని జలమండలి ఎండీ దానకిషోర్ తెలిపారు. తాగునీటిని అందించే హడ్కో, ఓ ఆర్ఆర్ ప్రాజెక్టు పనులను నిర్ణీత గడు వులోగా పూర్తి చేయాలని అధికారులు, నిర్వ హణ సంస్థలను ఆయన ఆదేశించారు. బు ధవారం జలమండలి ప్రధాన కార్యాల యంలో రెండు ప్రాజెక్టులపై ఎండీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ హడ్కో, ఓఆర్ఆర్ ప్రాజె క్టులను వీలైనంత త్వరగా ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.



ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. హడ్కో ప్రాజెక్టు సంబం ధించిన అన్ని పనులను ఫిబ్రవరి 2018 లో గా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పునరుద్ఘాటించారు. ఓఆర్ ఆర్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించే రిజర్వా యర్లు, ఇన్లెట్, ఔట్లెట్ పైపులైను విస్తరణ పనులకు సంబంధించిన

మిగతా 2లో...

స్వచ్ఛతపై 60 రోజులు!

- నేటి నుంచి కార్యాచరణ షురూ..
- ప్రతిరోజూ ఓ వినూత్న కార్యక్రమం
- కార్పొరేటర్లు, ఎన్జీవోల భాగస్వామ్యం
- జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి
- కార్యక్రమాలను ప్రకటించిన బల్దియా



హైదరాబాద్ సిటీ, జనవరి 3(మనం న్యూస్): హైదరాబాద్ నగరాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా కేంద్ర స్వచ్ఛ భారత్ మిషన్ ప్రకటించడంతో స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు 60రోజుల కార్యాచరణ ప్రణాళికను జీహెచ్ఎంసీ ప్రకటించింది. గురువారం నుంచి ప్రతి రోజు ఒక వినూత్న స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాలు, కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాము లను చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి. జనార్దన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

అపోలో హాస్పిటల్‌లో అరుదైన చికిత్స



హైదరాబాద్, జనవరి 3(మనంన్యూస్): గుండె వైఫల్యం తోబాధ పడుతున్న 70 సంవత్సరాల వృద్ధుడికి హైదర్‌గూడా అపోలో హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్‌ల బృదం లెఫ్ట్ వెంట్రిక్యలర్ అసిస్ట్ డివైస్ (ఎల్ వి ఎడి. హార్ట్ మేట్3) ను ఈవిధానంలో ఉపయోగించి ప్రాణాపాయ స్థితి నుండి సాధారణ స్థితికి తీసుకువచ్చారు అపోలో వైద్యులు ఈసందర్భంగా కాడ్డియాలజి హెచ్‌ఓడి డాక్టర్ వి.సూర్యప్రకాశరావు, ఛీప్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ కె.వెంకటరెడ్డి. డాక్టర్ పి,ఎల్, ఎస్. కపర్ధిలతో కలిసి బుదవారం హైదర్‌గూడా అపోలో హాస్పిటల్స్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈసందర్భంగా డాక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హసన్ (70) కు మధుమేహం, ధీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధితో పాటు పలుమార్లు గుండె సంబందిత చస్త్ర చికిత్సలు విదేశాల్లో జరిగాయన్నారు. అయినప్పటికి ఇటీవల 2015లో అపోలో హాస్పిటల్స్‌లో గుండెలో రక్త సరపరా నిలిచిపోయి హార్ట్ ఎటాక్ వచ్చిందన్నారు. అసమయంలో స్టంట్స్ వెసి గుండే పనితీరును మెరుగుపర్చడం జరిగిందన్నారు. తాజాగా సమస్య ఉత్పన్నం అవ్వగా 12 గంటల పాటు కార్డియాలజి వైద్య బృదం అధునాతన పద్దతిలో శస్త్ర చికిత్సలు జరపడంతో హసన్ పూర్తి స్థాయిలో కోలుకొని సాధారణ స్థితికి చేరుకోవడం జరిగిందన్నారు. ఈసమావేశంలో వివిద విభాగాల వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత పథకాల్లో మిగిలిన యూనిట్ల త్వరలో గ్రౌండ్ : జేసీ



హైదరాబాద్, జనవరి 3(మంనం న్యూస్) ఎస్సీ, ఎస్సీ,బిసీ, మైనార్టీ, శాఖల ద్వారా ఆర్థిక చేయూత పథకాల కింద 2014- 2015 సంవత్సరానికి సంబంధించి మిగిలిపోయిన యూ నిట్లను 15 రోజుల్లోగా, అదేవిధంగా 2015-2016 సంవత్సరానికి సంబంధించి మిగిలిన యూనిట్లను 15 రోజుల్లోగా గ్రౌండ్ చేయాలని హైదరా బాద్ జిల్లా ఇంచార్జి జాయింట్ జాయింట్ కలెక్టర్ నిఖిల బుధ వారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమీక్షలో సంబంధిత అధి కారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 2014-2015 సంత్సరానికి గాను కేవలం 19 యూనిట్లు గ్రౌండింగ్‌కు మిగిలి ఉన్నాయని, బిసి కార్పోరేషన్ ద్వా రా 8 మాత్రమే మిగిలి ఉన్నాయని, వీటన్నింటిని వారం రోజుల వ్యవధిలోగా గ్రౌండ్ చేసేందుకు ప్రత్యేకశ్రద్ద వహించాలని సూచిం చారు. ఇందులో ఏమైనా ఇబ్బందులుంటే ఎల్డింను వ్యక్తిగతంగా సప్రదించి పరిష్కరించు కోవాలన్నారు. ఎస్టీ కార్పోరేషన్ ద్వారా ఈసంవత్సరం 236 యూనిట్లు లక్ష్యం కాగా 629 దరఖాస్తులు వచ్చాయని వీటన్నింటిని గ్రౌండ్ చేసేందుకు ప్రత్యేకశ్రద్ద వహించాలని సూచించారు. ఇందులో ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎల్డిఎంను సంప్రదించి సమస్యను సత్వరమే పరీక్షరించుకో వాలన్నారు. ఎస్టీ కార్పోరేషన్ ద్వారా ఈసంవత్సరం 236 యూని ట్లు లోక్ష్యంగా, 629 దరఖాస్తులు వచ్చాయని వీటన్నింటిని గ్రౌండ్ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ కార్పోరేషన్ ద్వారా గత 3 ఆర్థిక సంవత్సరాఈల్లో మంజూరు చేసిన యూనిట్లు, సబ్సిడీ విడుదల చేసిన యూనిట్లు వంటి పూర్తి వివరాలను వెంటనే తనకంద జేయాలని సూచించారు. ఈసమావేశంలో లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ నాగేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి హన్మంత్ నాయక్, డిసి అభివృద్ధి శాఖ ఇంచార్జి డిడి. మంజుల, జిల్లా గిరిజన అభి వృద్ధి అధికారి రామేశ్వరీ దేవి తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్‌లో రూ.23వేల కోట్లతో ఎస్ఆర్‌డీపీ..!



హైదరాబాద్ సిటీ, జనవరి 3(మనం న్యూస): గ్రేటర్ హైదరాబాద్‌లో సిగ్నల్ ఫ్రీ రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు రూ. 23వేల కోట్ల వ్యయంతో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టామని, దీనిలో భాగంగా రూ. 3,200 కోట్ల వ్యయంతో పలు ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, కారిడార్ల నిర్మాణం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. అయ్యప్ప సొసైటీ జంక్షన్ వద్ద రూ. 44.30 కోట్ల వ్యయంతో నిర్మించిన అండర్ పాస్‌ను బుధవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. నగర మేయర్ బొంతు రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి కేటీ రామారావు మాట్లాడుతూ 'మిషన్ హైదరాబాద్' పేరుతో రానున్న ఏడేళ్లలో హైదరాబాద్ నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తిచేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 19ప్రాంతాల్లో రూ. 3,200 కోట్లతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని, దీనిలో భాగంగా చేపట్టిన అండర్ పాస్ నిర్మాణం

ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. నగరంలో చేపడుతున్న అండర్‌పాస్, ఫ్లైఓవర్ల నిర్మాణం ఎప్పటికి పూర్తవుతాయో మంత్రి ప్రక టించారు. ప్రస్తుత 2018లో మైండ్ స్పేస్ అండర్ పాస్, మైండ్ స్పేస్ ఫ్లైఓవర్, కూకట్‌పల్లి రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి ఫ్లైఓవర్, చింతల్‌కుంట అండర్‌పాస్ కామినేని ఫ్లైఓవర్, ఎల్బీనగర్ ఫ్లైఓవర్, ఎల్బీనగర్ అండర్‌పాస్ ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. జీహెచ్ఎంసీ, ఎన్‌హెచ్‌ఏఐ సంయుక్తంగా రూ. 1000కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఉప్పల్ నుంచి నారపల్లి ఫ్లై ఓవర్ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేయనున్నా మని కేటీఆర్ తెలిపారు. రూ. 270కోట్లతో అంబర్‌పేట్ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను కూడా త్వరలోనే ప్రారంభించనున్నామని పేర్కొన్నారు. ఇందిరా పార్కు నుంచి వీఎస్టీ వరకు రూ. 426కోట్ల వ్యయంతో స్టీల్ బ్రిడ్జిను నిర్మించడంతో పాటు ప్రస్తుతం ఉన్న పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవేను శంషాబాద్ వరకు పొడిగించనున్నట్లు వివరించారు. హైదరాబాద్ నగరంలో రహదారులను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించనున్నామని, వీటిని రెండు దశల్లో చేపట్టనున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఎస్ఆర్‌డీపీ తదితర పనులకు బాండ్లు, బాండ్ల రూపంలో నిధులను సేకరించనున్నామని తెలిపారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి జవాబుదారి తనంతో ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా కేంద్ర స్వచ్ఛ భారత్ మిషన్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా బల్దియా మేయర్, కమిషనర్‌ను మంత్రి అభినందించారు. ఈ ఓడీఎఫ్ ప్రకటన స్ఫూర్తితో స్వచ్ఛత కోసం మరింత అంకిత భావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హోజ్ రెన రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ 400ఏళ్లకు పైగా ఉన్న పురాతన నగరమైన హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసేందుకు ప్రజల భాగస్వామ్యం కల్పించనున్నట్లు తెలిపారు. రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్లోబల్ సిటీ నిర్మాణంలో భాగంగా మొట్టమొదటి అండర్ పాస్ నిర్మాణం రికార్డు స్థాయిలో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శమని అన్నారు. మేయర్ రామ్మోహన్ మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణ, అధికారుల్లో చిత్తశుద్ధి ద్వారానే రికార్డు సమయంలో ఈ అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. రానున్న రెండేళ్లలో దాదాపు 24 ప్రాజెక్ట్ పూర్తి అయ్యి ప్రజలకు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజల, విదేశీయులు ఉండే తన నియోజకవర్గంలో అండర్ పాస్ నిర్మాణం రికార్డు సమయంలో పూర్తికావడం సంతోషకరమన్నారు. డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ వందన సమర్పన చేసిన ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, జోనల్ కమిషనర్ హరిచందన, చీఫ్ ఇంజినీర్ శ్రీధర్, చీఫ్ సిటీ ప్లానర్ దేవెందర్‌రెడ్డి పాల్గొన్నారు.

2 నెలల్లో శివారు ప్రాంతాలకు తాగునీరు

(మొదటి పేజీ తరువాయి)

షెడ్యూల్‌ను సిద్ధం చే యాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త చర్యలు తీసుకో వాలని అధికారులు, నిర్వహణ సంస్థలను ఎండీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జల మండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు -1 డైరెక్టర్ ఎం. ఎల్లాస్వామి, ప్రాజెక్టు -2 డైరెక్టర్ డి. శ్రీధర్ బాబు, ఆపరేషన్స్-2 డైరెక్టర్ పి. రవి లతో పాటు ప్రాజెక్టు విభాగం సీజీఎం, జీఎం, ని ర్వహణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



బుధవారం హిమాయత్‌నగర్‌లోని బీసీ సాధికారత సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కస్తూరి జయప్రసాద్ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే 187వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

హిమాయత్‌నగర్, మనం న్యూస్

జనవరి 3 ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా

ప్రభుత్వం ప్రకటించాలి : టీమాస్ ఫోరమ్



చిల్కానగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రీ బాయి పూలే జయంతి ఘనంగా నిర్వహిస్తున్న టీమాస్ ఫోరమ్, ప్రజాసంఘాల ఐక్యవేదికల నాయకుల దృశ్యం

ఉప్పల్ జోన్, జనవరి 3 (మనం న్యూస్) : జనవరి 3ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని ప్రజా సంఘాల ఐక్య వేధిక టి మాస్ ఫోరమ్ అంతస్థుల అశోక్ అన్నారు. దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పూలే దంపతులు అత్యంత విలువల కోసం ఎంతో శ్రమించిన మహానీయురాలని ఆయన అన్నారు. చిల్కానగర్‌లో అంబేద్కర్ విగ్రహాం, బాపు జగ్జీవన్ రామ్ విగ్రహం ,సావిత్రీ బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పూలే దంపతులు ఉపాధ్యాయ వృత్తికే ఎంతో వన్నే తెచ్చారని, కుల వ్యవస్థను, కుల దురహంకారాన్ని, అణచివేతకు,అణగారరినవర్గాల కోసం ,ప్రజల కోసం,బాల్యవివాహాల నిర్మూలన కోసం, 150 సంవత్సరాల క్రితం పోరాటం చేసిన మహాయోదులన్నారు. సావిత్రీ బాయి అణగారిన మహిళల కోసం మహిళా సేవా మండలి ప్రారంభించి మహిళల కోసం నిరంతరం పోరాటం నిర్వహించారన్నారు. వారి ఆశయాలను టీమాస్ ఫోరమ నెరవేరుస్తుం దన్నారు. అందుకు గాను జనవరి 3 ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి మాస్ ఫోరమ్ నాయకులు బి.స్వామి, మారపాక సాయులు, బి.లక్ష్మణ్,రాజుగౌడ్, గోనే అంజయ్య, రాములు, పద్మ, బల్‌రామ్,చోటేమియా ,అశోక్ చారీ, లక్ష్మినారాయణ, చలపతి,నర్సింగ్‌రావు, రామ్‌చందర్, జె. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ తాగునీటి సమస్యను తీర్చడానికి కృషి



మంచినీటి పైపులైను పనులను ప్రారంభిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

గడ్డిఅన్నారం, జనవరి 03, మనంన్యూస్: కేసీ ఆర్ ప్రభుత్వం తాగునీటి సమస్యను తీర్చడానికి కృషిచేస్తుందని ఎల్బీనగర్ టీఆర్ఎస్ ఇంచార్జి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గడ్డిఅన్నారం కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్‌తో కలిసి డివిజన్‌లోగల కమలానగర్‌లోని డీసీబీ బ్యాంక్‌లైనులో 800 ఎంఎం మంచినీటి పైపులైను పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడి నుండి భాగ్యనగర దాహార్తిని తీర్చడానికి అటు గోదావరి నుండి ఇటు కృష్ణా నుండి పెద్ద ఎత్తున మంచి నీటిని తరలించడం జరిగిందని తెలిపారు. ఎండకాలంలో నీటి ఎద్దడి లేకుండా చేయడం జరిగిందని తెలిపారు. నగరం విస్తరణను దృష్టిలో ఉంచుకొని జీహెచ్ఎంసీ పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కృషి ఎనలేనిదని ఆయన ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో టీఆర్ ఎస్ పార్టీ నాయకులు రమేష్ ముదిరాజ్, ప్రేమ్‌నాద్ గౌడ్, ఆనంద్‌గౌడ్, బాలగౌడ్, విజయమ్మ, బాల సుందరం, సత్యం, రాణిరావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ముద్రబోయిన

చంపాపేట్, జనవరి 3, మనంన్యూస్: లింగోజిగూడ డివిజన్ పరిధిలోని మాస్ కాలనీలో రూ. 6 లక్షల నిధులతో చేపట్టనున్న యూజీడీ పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా డివిజన్‌లోని అన్ని కాలనీలలో 75 శాతం పనులు పూర్తి అయ్యాయని 2018 కాల పరిమితి నాటికి అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కమిటీ హాల్ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, పార్కులపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు ఆయన తెలిపారు. ఇంతవరకు భూగర్భ డ్రైనేజీలు లీకై మురుగు నీరు రోడ్ల వెంబడి పారేవని, ప్రస్తుతం కొత్తగా 12 ఇంచుల పైపులు వేసి లీకు కాకుండా మరమత్తులు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఏసమస్యలు ఉన్నా సమాచారం తెలిపినట్లయితే సమస్యలు తీర్చడానికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సతీష్ గౌడ్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కందికంటి శ్రీధర్‌గౌడ్, వార్డు సభ్యులు పార్వతి, ఏరియా కమిటీ సభ్యులు శ్రీధర్, శోభారాణి, సుశీల, కుమార్, ఇంద్రాజీ, నీలకంటం, సరళ, రాంబాబు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు పెద్దపీట



పార్కు పనులను పరిశీలించిన కార్పొరేటర్ సామస్వప్న సుందర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 03,మనంన్యూస్: తమ డివిజన్‌లో అభివృద్ధి పనులకు పెద్ద పీట వేయడం జరుగుతుందని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ సామస్వప్న సుందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డివిజన్‌లోని సుబ్రమణ్యకాలనీలో అభివృద్ధిలో భాగంగా నిర్మిస్తున్న పార్కు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో పచ్చదనం, పారిశుద్ధ్యానికి ప్రాముఖ్యతను ఇస్తామని తెలిపారు. పచ్చదనం ఉంటేనే కాలనీ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం 2015,2016,2017 వ సంవత్సరాలలో కోటి మొక్కల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా పచ్చదనంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం

డిప్యూటీ మేయర్



స్థానికులతో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్

అమీర్‌పేట, జనవరి 3, మనం న్యూస్: నగరంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు నగర డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ అన్నారు. జిహెచ్ఎంసి అధికారులతో కలిసి బుధవారం భరత్‌నగర్, బోరబండ ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణాన్ని చూసి అధికారుల పై డిప్యూటీ మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే చెత్తాచెదారాన్ని తొలగించాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా పౌరులు కూడా నగరాన్ని స్వచ్ఛతలో ముందు నిలపడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మధురానగర్ కాలనీలోని మారుతి సేవా సమితి వ్యవస్థాపకులు లక్ష్మీకాంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజలో పాల్గొన్న మధురానగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, సీఎ కావేటి శ్రీనివాసులు, కార్పొరేటర్ సామల హేమ, కాలనీ సభ్యులు మహేశ్ నాయుడు, జగదీశ్, బాబురావు తదితరులు.
(అమీర్‌పేట, మనం న్యూస్)

నూతన జోనల్ కమిషనర్‌ను

కలిసిన కార్పొరేటర్



ఇన్‌చార్జి జోనల్ కమిషనర్‌ను కలిసి అభినందనలు తెలుపుతున్న కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు

చంపాపేట్, జనవరి 03,మనంన్యూస్: ఈస్ట జోన్ ఇంచార్జి జోనల్ కమిషనర్‌గా నియమితులైన పి.శ్రీనివాస్ రెడ్డిని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు బుధవారం కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ఈస్ట్ జోన్ పరిధిలోని డివిజన్ల మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి. విజయ్‌కృష్ణ, ఏరియా కమిటీ సభ్యులు శ్రీధర్, ఇంద్రాజీ, కుమార్, అహ్మద్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయాన్ని అభివృద్ధి పరుస్తాం : మంత్రి

అమీర్‌పేట, జనవరి 3, మనం న్యూస్: బల్కంపేటలోని ఎల్లమ్మ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మత్స్య, పాడి పరిశ్రమ, సినిమాటో గ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎల్లమ్మ ఆలయ విడిది భవనంలో అద్దెలు తగ్గించడంలో కృషి చేసినందుకు మంత్రి తలసానిని ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్లమ్మ ఆలయానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తారని తెలిపారు. వారికి సౌకర్యాలను కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వివరించారు. త్వరలోనే మల్టిలెవెల్ పార్కింగ్‌ను ఆలయ విడిది భవనం వెనుక వైపు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మంత్రిని కలిసిన వారిలో ఈఓ ఎంవి శర్మ, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ధర్మకర్తల మండలి సభ్యులు బి.ఆర్.నారాయణరాజు గౌడ్, బొడ్డు శ్రీనివాస్ గౌడ్, నాయిని శ్రీనివాస్ గౌడ్, హేమలత, ఎం.రమేశ్, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.




మంత్రి తలసానిని సన్మానిస్తున్న ఎల్లమ్మ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు

విద్వాన్, ప్రవీణ, విశారధ మద్యమ పండిత శిక్షణ పూర్తి చేసిన

అభ్యర్థులకు టీఆర్‌టీకి అనుమతించాలి

- రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం నేతలు



హిమాయత్‌నగర్, జనవరి 03, మనం న్యూస్ : ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్వాన్, ప్రవీణ, మధ్యమ విశారధ పండిత శిక్షణ పూర్తి చేసిన నిరుద్యోగ హిందీ పండితులకు టిఆర్‌టి రాయడానికి అనుమతి ఇవ్వాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి గండమల్ల విశ్వరూం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.వో నెం.25ను తక్షణమే రద్దు చేసి టిఆర్‌టిలో అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో 50వేల మంది శిక్షణ పూర్తి చేశారని వారు వెల్లడించారు.2014 ఎన్‌సీటిఈ నిబంధన ప్రకారం హిందీ డిగ్రీలైన విద్వాన్, ప్రవీణ, మధ్యమ విశారధ పరిక్షల ద్వారా పండిత శిక్షణ తీసుకున్న అభ్యర్థులు అనర్హులుగా ప్రకటించడం ఏంత వరకు సమాంజసం అని వారు ప్రశ్నించారు.విద్యా శాఖ నిర్ణయం వల్ల వేలది మంది నిరుద్యోగులు వీధిన పడుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం అమలు చేసి విద్వాన్, ప్రవీణ, మధ్యమ విశారధ పండిత శిక్షణ పూర్తి చేసిన నిరుద్యోగులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మురళి కృష్ణ, వేణుగోపాల చారి,శశికళ, హైమవతి, సూజాత తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నాయకుని కుటుంబానికి మంత్రి పరామర్శ

అమీర్‌పేట, జనవరి 3, మనం న్యూస్: సనత్‌నగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మత్స్య, పాడి పరిశ్రమ, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనివాస్ కుమారుడు శ్రావణ్, శ్రీధర్‌లకు పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. పార్టీలో శ్రీనివాస్ లేని ఎప్పటికీ ఉంటుందని మంత్రి తలసాని అన్నారు. నివాళులు అర్పించిన వారి లో టిఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.



శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి తలసాని



మలక్‌పేట్ ఆర్‌టీఓ ఏ.నాగరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యాలయ సిబ్బంది



జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి అభినందనలు తెలుపుతున్న బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న

సబిత ఇంద్రారెడ్డి చేసిన

అభివృద్ధి ఎక్కడ.?

శ్వేతపత్రం విడుదల చేయాలి

బాలాపూర్, జనవరి 03, మనంన్యూస్: మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి ఎక్కడని దానిపై శ్వేత పత్రం విడుదల చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జల్‌పల్లిలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం అభివృద్ధి జరిగిందంటే ఈ మూడున్నర సంవత్సరాల లోనే జరిగిందని మాజీ హోంమంత్రి గుర్తించుకోవాలని ఆయన సూచించారు. రోడ్లు, డ్రైనేజీలు గత ప్రభుత్వ కాలంలో ఎక్కడ జరిగా యో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం మహేశ్వరం నియోజకవర్గంలో 90 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని దీనిపై ఆధారాలతో సహా నిరూపిస్తామని సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ నగరపంచాయితీ చైర్మెన్ సామనర్సింహ్మాగౌడ్, యంపిపి తీగల విక్రంరెడ్డి, కమీషనర్ సాబెర్ అలీ, దూడల సుధాకర్‌గౌడ్, వైస్ ఎంపీపీ ఒమర్‌బాం తదితరులు పాల్గొన్నారు.

ఆటో ట్రాలీలకు బస్టాండులో

పర్మిషన్ ఇవ్వాలని విజ్ఞప్తి



ట్రాఫిక్ సీఐని కలసి వినతి పత్రం అందచేస్తున్న ఏఐటీయుసి నాయకులు

ఎల్బీనగర్, జనవరి 03, మనంన్యూస్: ఎల్బీనగర్ రింగురోడ్డు లోని ఆటో ట్రాలిలకు స్టాండులో నిలుపుకునేందుకు పరిమిషన్ ఇవ్వా లని బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాగోల్‌లోని ట్రాఫిక్ సీఐ నాగమల్లును కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎల్బీనగర్ రింగ్‌రోడ్డులో గత 20 సంవత్సరాలుగా ఆటో ట్రాలి బండ్లను నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ మధ్య కాలంలో స్టాండుల దగ్గర నిలిచి ఉన్న ట్రాలి బండ్లను ఫోటో లు దించి రూ. 200 నుండి 1200 వరకు చలానులు విధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కిరాయి ట్రాలిలను నడుపుకుంటూ అష్టకష్టాలు పడుతుంటే ట్రాఫిక్ పోలీసులు చలన్‌లు వేసి మమ్ముల ఇంకింతగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. కిరాయిలు దొరకకా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని ఇప్పటికైనా మాయందు దయ ఉంచి ట్రాలి ఆటోలకు స్టాండులో నిలుపుకునే విధంగా పర్మిషన్ ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. సీఐని కలిసిన వారిలో ఏఐటీయూసీ ఎల్బీనగర్ అధ్యక్షులు ఎస్.యాదయ్య, జంగయ్య, పి.నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ఎస్సై



దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఎస్ఐ రాజేందర్

అమీర్‌పేట, జనవరి 3, మనం న్యూస్: కేవలం శాంతి భద్రతల పరిరక్షణలోనే కాదు సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటామని ఎస్ఆర్‌నగర్ ఎస్ఐ రాజేందర్ గౌడ్ అన్నారు. ఎస్ఆర్‌నగర్ ఈస్ట్ శ్రీనివాసనగర్ కాలనికి చెందిన రాజారావు ఆధ్వర్యంలో బుధవారం ఫుట్‌పాత్‌ల పై ఉండేవారికి దుప్పట్ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేందర్ తన వంతు సహకారాన్ని అందజేశారు. రాజారావుతో కలిసి దుప్పట్లను పంపిణి చేశారు.

జల్‌పల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

బాలాపూర్,జనవరి 03,మనంన్యూస్: మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తమ నియోజకవర్గ పరిధిలోని బాలాపూర్ మండలం, జల్‌పల్లి మున్సిపాలిటి పరిధిలోగల శ్రీరాం కాలనీలో బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ జల్‌పల్లి మున్సిపాలిటి పరిధిలోని శ్రీరాం కాలనీలో రూ.13 లక్షల నిధులతో శ్మశాన వాటిక ప్రహారిగోడ నిర్మాణం, రూ.7 లక్షలతో శ్రీరాంకాలనీలోని శ్రీకృష్ణ దేవాలయం పరిసరాలలో డ్రైనేజి నిర్మాణం, రూ.3 లక్షల 50 వేలతో బస్టాప్‌లలో పబ్లిక్ టాయిలేట్ నిర్మాణా పనులకు కెటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం మరాఠ భవనంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఎమ్మెల్యే తీగల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కేంద్రం నుండి స్వచ్ఛ సర్వేక్షన్ సమితి అధికారుల బృందానికి ప్రజలు జరిగిన అభివృద్ధి గురించి వివరించాలని తెలిపారు. గత సంవత్సరం అభివృద్దికి, ఈ సంవత్సర అభివృద్దికి తేడాను వివరించి చెప్పాలని, తద్వారా తమ మున్సిపాలిటిని నెంబర్ 1 మున్సిపాలిటిగా చేసేవిధంగా చూసి దానిద్వారా వచ్చే నిధులను వినియోగించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జల్‌పల్లి మున్సిపాలిటిలో ఇప్పటికే ఎన్నో కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, రాబోయే రోజులో ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు తీసుకొని వచ్చి కాలనీలో మౌళిక సదుపాయాల కోసం వెచ్చిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మహిళ సంఘాలకు రూ. 10 లక్షల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి తీగల విక్రంరెడ్డి, వైస్ యం.పి.పి ఒమర్‌బాం, బడంగ్‌పేట్ చైర్మెన్ సామ నర్సింగ్ గౌడ్, కమీషనర్ సాబర్ అలీ, పవన్‌చ, తీగల అనితరెడ్డి, సుధాకర్‌గౌడ్, ఖలీఫ, నయింఖాన్, పద్మ, బర్కర్ అలీ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రసంగాన్ని అడ్డుకున్న ఎమ్మార్పీస్ కార్యకర్తలు...

ఎమ్మెల్యే సభప్రాంగణానికి వచ్చే ముందు కొంతమంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అడ్డుకొని కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాధాలు చేసారు. తమ నాయకుడు మంద కృష్ణ మాదిగను శాంతియుతంగా నిరసనలు తెలుపుతుంటే అర్ధరాత్రి అరెస్టులు చేసి జైల్‌కు తరలించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ అఖిల పక్షాన్ని డిల్లీకి పంపిస్తామని చెప్పి 6 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటికైనా అఖిల పక్షాన్ని డిల్లీకి పంపించి వర్గీకరణకు సహకరించాలని, లేకుంటే జరుగబోయే పరిణామా లకు ప్రభుత్వం భాద్యత వహించవల్సిందని హెచ్చరించారు. అడ్డుకున్నవారిలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు రవిమాదిగ, జిల్లానాయకులు ఎంజాల రాము మాదిగ, దానయ్య మాదిగ, ఎంజాల శివకుమార్ మాదిగ, గణేష్ మాదిగ, అర్జున్‌మాదిగ, టీడీపీ సీనియర్ నాయకులు కొండ్రు.దాస్‌ప్రకాశ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన దేవీత్రయ గీతాజ్ఞాన యజ్ఞం

గడ్డిఅన్నారం, జనవరి 03, మనంన్యూస్: మానవ జీవిత సారం మొత్తం భగవద్గీతలో నిక్షిపమై ఉందని, భగవద్గీత ఐదవ వేదంగా భావిస్తారని, మహాభారత యుద్ధంలో అర్జునుని బంధుప్రీతి, వ్యామోహం నుండి బయటపడేయడానికి, ధర్మ పరిరక్షణకు తన కర్తవ్యం నిర్వహించడానికి శ్రీకృష్ణుడు ఉపదేశించిన భగవద్గీతను అందరు ఆచరించాల్సిన అవసరం ఉందని బ్రహ్మశ్రీ మురుకుంట్ల రాజేశ్వర శర్మ అన్నారు. కర్మన్‌ఘాట్‌లోని ఇంద్రా థియేటర్ ఎదురుగా ఉన్న ఫంక్షన్ హాల్‌లో జనవరి 1వ తేది నుండి మూడురోజుల పాటు నాలుగు వందల యాభై హోమగుండాలలో విశ్వశాంతి, లోక కల్యాణార్థం బ్రహ్మశ్రీ రామకృష్ణానందగిరి స్వామి ఆశిస్సులచే మురుకుంట్ల రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో 1800 వ శ్రీసర్వసౌభాగ్య దేవీత్రయ గీతాజ్ఞాన యజ్ఞం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ వేద పండితులచే గణపతి పూజ, గోపూజ, సరస్వతి, ధనలక్ష్మి, కనకదుర్గ కుంకుమార్చనలు, హోమాలు సాయంత్రం సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు



హోమంలో పాల్గొన్న భక్తులు

నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమంలో మురుకుంట్ల రాజేశ్వర శర్మ మాట్లాడుతూ వేదాలలో అనేకమైన శాస్త్రీయ విషయాలు పొందుపర్చి ఉన్నాయని వాటిని, మన హైందవ ధర్మం యొక్క విశిష్టతను అందచేయాల్సిన భాద్యత మనందరిదని, సర్వజనుల సుఖశాంతులకై ఈ కార్యక్రమం నిర్వహించామని దీనిని విజయవంతం చేసేందుకు తోడ్పడిన దాతలకు, భక్తులకు, స్వచ్ఛంద సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో శివక్రాంతి సేన ఉపాధ్యాక్షులు శ్రీధర్ శర్మ, ప్రపంచ బ్రాహ్మణ సమాఖ్య కార్యదర్శి గీతామూర్తి, దేవేందర్‌రెడ్డి, పుష్పలత, సత్తిరెడ్డి, సంగారెడ్డి, శంకర్, వేదపండితులు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణ పనులు

పరిశీలించిన ఎమ్మెల్యే



దేవాలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చింతల

అమీర్‌పేట, జనవరి 3, మనం న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లో నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణ పనులను ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం మూడు ఎకరాల ఇరవై గుంటల స్థలంలో ఆలయాన్ని నిర్మాణం జరుగుతుందన్నారు. ఆలయంలో రెండు మహాగణపతి దేవాలయాలు, కలియుగ వేంకటేశ్వర స్వామి దేవాలయం, ఉభయ అమ్మవారి దేవాలయాలను నిర్మిస్తున్నట్లు వివరించారు. మొత్తం 32 కోట్ల రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణం జరుగుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈ రాధాకృష్ణ, అసిస్టెంట్ ఏఈ చల్మానాయక్, తపతి వెంకటకృష్ణా రావు, బిజెపి నాయకులు శంకర్, యాదగిరి చారి తదితరులు పాల్గొన్నారు.

తాళం పగులగొట్టి కారు చోరి



ఇంటి తాళం పగులగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

వనస్థలిపురం, జనవరి 03, మనంన్యూస్: తాళం వేసిన ఇంటికి తాళం పగుల గొట్టి కారును చోరి చేసిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీఎన్‌రెడ్డి నగర్ సాగర్ కాంప్లెక్స్‌లోని ఫ్లాట్ నెంబర్ 208లో నివాసం ఉంటున్న సోమయాజ్ అనే వ్యక్తి తన ఇంటికి తాళం వేసి కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్న తన కూతురి తగ్గరకు వెల్లడం జరిగింది. దీని అదునుగా చూసిన దొంగలు ఇంటి తాళం పగలకొట్టి పోర్డు పీఓ కారును దొంగిలించారని తెలిపారు. సోమయాజ్ అల్లుడు నవరత్న విశాల్ పిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మైనార్టీ కమిషన్ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు



జీడిమెట్ల, జనవరి 3, మనం న్యూస్ : తెలంగాణ మైనార్టీ కమిషన్ ఛైర్మన్ ఖమ్రుద్దీన్‌ను కలసి టిఆర్ఎస్ చింతల్ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ శుభకాంక్షలు తెలిపారు. బుధవారం నూతనంగా నియమితులై ఆయనను కలసి మహ్మద్‌రఫీ మైనార్టీల సమస్యలు పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ యాసిన్, ఆయూబ్, మహ్మద్ హఫీజ్ పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 4)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త. వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

స్నేహితులు మిమ్మల్ని పొగిడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

మల్కాజిగిరి అభివృద్ధికి కలిసి పని చేద్దాం

● ఎమ్మెల్సీ మైనంపల్లి

మేడ్చల్, జనవరి 3, మనం న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి అందరం సహకరిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు అంకిత భావంతో పని చేద్దామని ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం మౌలాలి డివిజన్‌కు చెందిన టీఆర్ఎస్ సీనియర్ నేతలు అమీనుద్దీన్, ఎస్‌కెబాబా ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావును కలిసి పూలబొకేలందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ... కొత్త ఏడాది తాను నగరంలో లేనని, మంగళవారం రాత్రి వచ్చానని ఆలస్యంగానే నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్నానిచెప్పారు. ఈ కొత్త ఏడాదిలో నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మౌలాలి గుట్ట అభివృద్ధికి రూ 25 కోట్లు కేటాయించారని, మౌలాలి ప్రాంత వాసులకు కొత్త ఏడాది సీఎం ఇచ్చిన వరమని ఈ సందర్భం గా సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మైనంపల్లి గుర్తు చేశారు.మన నియోకవర్గం అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అటు స్థానిక ప్రజా ప్రతినిధులకు, ఇటు సమస్యల పరిష్కారంలో అధికారుల కు ఎల్ల వేళలా సహక రించి సమష్టిగా మన మల్కాజిగిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మైనంపల్లిను కలిసిన వారిలో టీఆర్ఎస్ మౌలాలి డివిజన్ ఉపాధ్యక్షుడు ఎస్‌కె బాబా, సీనియర్ నాయకులు అమీనుద్దీన్, అయాజ్‌అలీ , మసూద్, మహేష్‌గౌడ్, అఖిల్, సందీప్,,నవాజ్ ఉన్నారు.



మైనంపల్లికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అమీనుద్దీన్, ఎస్‌కె బాబా తదితరులు

బొమ్మరాసిపేట్ గ్రామ రైతుల ధర్నా

కీసర(జనవరి 3)మనంన్యూస్: కేశవపూర్ రిజర్వాయర్‌లో తమ భూములు కోల్పోతున్న బొమ్మరాసిపేట్ రైతులు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్లో మహ ధర్నా నిర్వహించారు. అనంతరం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి కలెక్టర్ యంవి రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూములను కోల్పోవడంతో మాకు జీవనాధారం లేకుండా పోతుందని,భూములు కోల్పోతున్న రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.రిజర్వాయర్ నిర్మాణం కోసం భూసేకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయానికి భూములు కోల్పోతున్న రైతులు ఆవేదన. చెందుతున్నారు ప్రాజెక్ట్కు సంబందించిన విషయాలను రైతులకి తెలియజేయకుండా ,భూములు కోల్పోతున రైతులకు భూముల పై ఆధారపడి జీవిస్తు న్న ప్రజలకు పరిష్కారం చూపకుండా భూము లలో సర్వేలు నిర్వహించడం ద్వారా మా జీవన దరమైన భూమిని కోల్పోతే రైతుల పరిస్థి తి విషమంగా మరి వారికి మనుగడకు ఎలా సాగుతుందని రైతుసంఘం సభ్యులు అయ్యన్న గారి రవికిరణ్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. పది టీఎంసీల నీటి రేజర్వాయర్ వల్ల తమ విలువైన పంట పొలాలు కోల్పోతున్నామని అయితే ఈ రేజర్వాయర్ టీఎంసీల సామర్థ్యాన్ని తక్కువ చేసి నిర్మిస్తే పంట పొలాలు తమకు దక్కుతా యని ప్రభుత్వం ఈ విషయం మీద పునరా లోచించుకోవాలని తమకు తెలియకుంటా తమ భూములను ఎలా సర్వే చేస్తారని రైతుల ప్రభు త్వం అని చెప్పుకుంటూనే రైతుల పై ఇలాంటి దాష్టీకానికి పాల్పడటం ఏమి ప్రయోజనం లేని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతరని తాల్ల నరసింహ రెడ్డి తెలిపారు.ప్రభుత్వం భూసేకరణ జరుగుతున్న అన్ని గ్రామాలలో పర్యటించి రైతు ల అభిప్రాయాలు తెలుసుకివాలని భూసేకరణ ద్వారా వచ్చే ఇబందులను పరిష్కరించాలని 2013 భూసేకరణ చట్టం ప్రకారం బాధిత రైతు లకు న్యాయం చేయాలని కోరుతూ మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అయన్నా గారి రవికిరణ్ రెడ్డి,తాల్ల నరసింహరెడ్డి,గోళ్ల పర్వతాలు,దేవేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి ,బం టు భాస్కర్,మొలుగు మైసయ్య, రైతులు ధర్నా లో పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగిన రైతులు

'చేయూత' ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

● సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : వేణుగోపాల్‌రెడ్డి



చిన్నారులతో కొత్త ఏడాది వేడుకలు జరుపుకుంటున్న సేవా సంస్థ ప్రతినిధులు (చిత్రంలో దుప్పట్ల పంపిణీ)

మేడ్చల్, జనవరి 3, మనం న్యూస్ : సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చేయూత సేవా సంఘం ప్రతినిధి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. కొత్త ఏడాది ఆగమనం పురస్కరించుకుని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చేయూత సేవా సంఘం ప్రతినిధులు వేణుగోపాల్‌రెడ్డి, రమణారెడ్డి, సునితలు నగరంలోని పలు ప్రాంతాలలో ఫుట్‌పాత్‌లు, బస్టాప్‌లలో నిద్రిస్తూ నిరాశ్రయిలైన 40 మంది నిరు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అదే విధంగా 30 మంది చెవి, మూగ విద్యార్థులకు భోజనం వసతి ఏర్పాటు చేయడంతో పాటు, వారందరికి మిఠాయిలు (స్వీట్లు) పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా సేవా ంఘం ప్రతినిధులు వేణుగోపాల్‌రెడ్డితో పాటు ప్రతినిధులు రమణా రెడ్డి, సునిత సభ్యుడు, ప్రముఖ హోమియోపతి వైద్యులు, డాక్టర్ కామేశ్వర రావులు మాట్లాడుతూ కొత్త ఏడాదిలో అందరూ సంతోషంగా ఉండాలని, వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.


తమ సేవా సంస్థ తరుపున కొత్త సంవత్సరంలో మరింత మెరుగైన సేవలను అందిస్తామని స్పష్టం చేశారు.

మౌలిక వసతుల కల్పనకు

పెద్దపీట

● కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

మేడ్చల్, జనవరి 3, మనం న్యూస్ : మల్కాజిగిరి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పన కు తాను పెద్ద పీట వేస్తానని డివిజన్ కార్పొరేటర్ ఎన్. జగదీష్‌గౌడ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని ఎల్‌బీనగర్‌లో రూ 30 లక్షల తో సీసీ రోడ్డు, రూ 10 లక్షలతో భగత్ సింగ్ నగర్‌లో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ (శంకుస్థాపన) చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని వివిధ కాలనీలు, బస్తీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. కాలనీల అభివృద్ధిలో స్థానికుల సహకారం, భాగస్వామ్యం అవసరమని స్పష్టం చేశారు .కాలనీ సంక్షేమ సంఘాల నాయకులకు తాను ఎల్ల వేళల అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా కాలనీ వాసులు పర్యవేక్షించాలని ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ నాగేందర్, అసోసియేషన్ నాయకులు నిరంజన్‌గౌడ్, ప్రవీణ్ రాజు, కృష్ణయావ్, మహే ష్, మీనా, ప్రవీణ్ గౌడ్, శబూరద, అంజమ్మ, అంజలి, మక్బూల్, సాయి, రత్నం, బబ్లూ, వార్డు మెంబర్లు గణేష్, ప్రవీణ్‌గౌడ్, జ్ఞానేశ్వర్, పీఎస్ శ్రీనివాస్, సంజయ్, కోటేశ్వర్, సులోచన, టీఆర్ఎస్ డివిజన్ ధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయ కులు జి. కృష్ణ, కృష్ణగౌడ్, ఈశ్వర్‌గౌడ్, బాలకృ ష్ణ, సూరి, శోభన్, నవీన్, శ్రీనివాస్, వినయ్, రాజు, రాజేష్, మక్బూల్ పాల్గొన్నారు.



రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

వాటర్ ప్లాంటును ప్రారంభించిన ఎమ్మెల్యే

కీసర(జనవరి 3)మనంన్యూస్:బాలవికసవారి సౌజన్యంతో కీసర మండలోని.రాంపల్లి దాయర గ్రామపంచాయతీ పరిధిలోని జనురాం కాలనీలో ఆరు లక్షల వ్యయంతో స్వచ్ఛమైన తాగునీరు కాలనీ ప్రజలకు అందించేందుకు బాలవికస ఫౌండేషన్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే మలిపెద్ది సుధీ ర్రెడ్డి గారి చేతుల మీదుగా మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం జరిపారు. ఇదివరకు రాంపల్లి దాయర గ్రామ పంచాయతీ ఆవరణలో బాలవికస వారు .మిగిలిన వాటర్ ప్లాంటు ను ఏర్పాటు చేసి న సంగతి విదితమే తమ గ్రామ ప్రజలకు మంచి త్రాగునీరు అందిచే ఉద్దేశంతో ఉన్న బాల వికాస సంస్థ వారికి తమ గ్రామపంచాయతీ తరపున ఎప్పుడూ అందుబాటులో ఉండి తమ సహాయస హకారాలు అంది స్తామని సర్ప ంచ్ గంగిమల్లేష్ అన్నారు తమ ఎమ్మె ల్యే స్వస్థలం మీదుగా ప్రారంభోత్సవం ఎంతో శుభదాయకం అన్నారు. ఇందులో భాగంగా గ్రామం లో సర్పంచ్ గంగి మల్లేష్ అధ్యక్షత గ్రామసభ కార్యక్ర మం నిర్వహించారు .పలు అభివృద్ధి పనులపై చర్చించారు.కీసర మండల జడ్పిటిసి రమాదేవి, యంపిపి. రామారం సుజాత,వైస్ ఎంపిపి స్వప్న వెంకటరెడ్డి, మోర రవికాంత్, బలశౌరెడ్డి, ఇంద్రారెడ్డి, వినోద్, అంజిరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తెరాస గ్రామ అధ్యక్షు లుశివ, సుదర్శన్, జయమ్మ, గ్రామప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాలకార్మికుల నిర్మూలన రూపుమాపాలి

• చైల్డ్‌లేన్ పట్టణ ఇంఛార్జి జ్యోతి




సమావేశంలో మాట్లాడుతున్న ఇంఛార్జి జ్యోతి

తాండూరు టౌన్,జనవరి 3(మనం న్యూస్): పట్టణంలో ని మోహిన్ కాన్వెంట్ స్కూల్‌లో బాల కార్మికుల నిర్మూలన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అందులో భాగంగా హెచ్ఎం ఇస్మాయిల్ మాట్లాడుతూ ఆడపిల్లలు చదువాలని, బాల్యవిహాహాలు ఆపాలని, ప్రభుత్వం చేస్తున్న ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం రావాలని బాలకార్మికులు పనిలో కాకుండా బడిలో ఉండాలని ఆయన వివరించారు. కార్యక్రమంలో చైల్డ్‌లేన్ పట్టణ ఇంఛార్జి జ్యోతి మాట్లాడుతూ ఆడపిల్లలపై ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరుగకుండా చూసేందుకు ఈ సంస్థ నెలకొల్పారని అన్నారు. బాలకార్మిక, బాల్య వివాహాలు రూపుమాపేందుకు సంస్థ పని చేస్తుందని, ప్రతిపాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు.బాల్యంలో ఆడపి ల్లలకు పెళ్లిలు చేయడం వల్లన వారు శారీర కంగా, మానసికంగా ఎదు గుదల ఉండదని,ఇందు కు ముఖ్య కారణం బీదరికం గ్రామీణ ప్రాం తాలలో ఎక్కువగా ఉంటుందని, అలాగే గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు నిరక్ష్యరాస్యులై ఉండడం ,ఆడపిల్లలకు తొందరగా పెళ్లిచేస్తే మా బాధ్యత తీరిపోతుందని వారు అనుకోవడం జరుగుతుందని,అందుకు ప్రభుత్వం తరపున అవగాహన సదస్సులు కల్పిస్తున్నామని తెలిపారు.



హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని తిరుమల్‌నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమల్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రకృతి గురించి చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలలో చక్కని డ్రాయింగ్ వేసిన 10 మంది విద్యార్థులకు ముఖ్య అతిధిగా హజరైన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ వై. ఎం. ధర్ అందచేశారు ఈ కార్యక్రమంలో తిరుమల్‌నగర్ అధ్యక్షుడు ఎండి రఫిక్, సభ్యులు కృష్ణమూర్తి, నాగన్న , కల్లం కృష్ణారెడ్డి, ఎం. శ్రీనివాస్‌రావు, ఈ. మల్లేష్ గౌడ్, ఎస్ మురళీచారి,కృష్ణమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింగరావు ,ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలాలి హెచ్‌బీకాలనీ, మనం న్యూస్



మల్కాజిగిరి సర్కిల్ ఆధ్వర్యంలో మౌలాలి భరత్‌నగర్‌లో బుధవారం రోడ్డు ప్యాచ్ వర్క్ నిర్మాణ పనులు ప్రారంభమైనాయి. ఈ పనులను టీఆర్ఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఎస్‌కెబాబా, సీనియర్‌నేత ఆమీనుద్దీన్‌లు పరిశీలించారు. గుంతలు తేలి అధ్వాన్నంగా మారిన రోడ్లపై ప్రయాణీకులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా సహకారంతో ఎట్టకేలకు రహదారుల మరమ్మత్తు పనులు జరుగుతుండటంతోస్థానికులు, పాదచారులు, వాహన దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వారు పేర్కొన్నారు.

(మేడ్చల్ ప్రతినిధి, మనం న్యూస్)



హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని ఎస్టీ ఆర్‌నగర్ శాంతినగర్, న్యూ నర్సింహ్మనగర్ కాలనీల ప్రజలు, కురమ సంఘం అధ్యక్షుడు బీరప్ప ఆధ్వర్యంలో కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యకు కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం వార్డు ఆఫీసు ఆవరణలో కార్పొరేటర్‌కు వినతిపత్రం అందచేశారు. వినతిపత్రంలో బండ బావి వద్ద వాకింగ్ ట్రాక్, కమ్యూనిటీ హాల్‌లు నిర్మించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీల నాయకులు, టీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ శ్రావణ్‌కుమార్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, అలి వేలు, రమేష్, బీరప్ప, మురుగన్, రాములు, వాసు, పాల్గొన్నారు.

మౌలాలి హెచ్‌బీకాలనీ, మనం న్యూస్

పాఠశాలలో యాజమాన్య శిక్షణ కార్యక్రమం

దోమ జనవరి 3 మనం న్యూస్:దోమ మండలంలోని ఎంఆర్‌సిలో దోమ మండల పాఠశాల యాజమాన్య కమిటి సభ్యుల శిక్షణ కార్యక్రమము జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అథితిగా దోమ మండల ఎంపిపి వెంకటయ్య, మండల ఎంపిడిఓ నాగ ప్రత్యూష, మండల ఎంఈఓ హరిచందర్, బొంపల్లి జిఎచ్ఎం హరిలాల్, ఆర్‌పి మాధవ రెడ్డి, అన్ని మండలాల పాఠశాల చైర్మెన్‌లు పాల్గొన్నారు. పాఠశాల పనితీరును ఏవిధంగా నిర్వహించాలని వారి భాధ్యతలు గురించి, పిల్లలను బడిలో ఏవిధంగా చేర్పించాలి మరియు రోజు వారిగా పాఠశాలకు ఉపాధ్యాయులు హాజరు అవుతున్నారా లేదా అని పరిశీలించాలి అని తెలిపారు. మధ్యాహ్న బోజన పరిశీలన అంశాల గురించి తెలియజేయడం జరిగింది.

డాక్టర్ ప్రియాంకకు అవార్డు


అవార్డు అందుకుంటున్న డాక్టర్ ప్రియాంక

మౌలాలి హెచ్‌బీకాలనీ, జనవరి 3, మనం న్యూస్ : సావిత్రిబాయ్ పూలే 187వ జయంతి పురస్కరించుకొని సందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బీసీ సంఘం పమావేశంలో బీసీ కమిషన్ ఛైర్మన్ రాములు జెడ్పీటీసీ ఛైర్ పర్సన్ తుల ఉమ చేతుల మీదుగా హెచ్‌బీ కాలనీకి చెందిన డెంటల్ డాక్టర్ , తెలంగాణ డెంటిస్ట్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ప్రియాంక, తిరుమల్‌నగర్ లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ ఆమెకు సావిత్రి బాయ్ పూలే అవార్డును ప్రధానం చేవారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ తనకు ఈ అవార్డు లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో ఇంకా తాను ప్రజలకు మెరుగైన సేవా కార్యక్రమాలు అందిస్తానని పేర్కొన్నారు.

పెట్టకుండా ఎండుతున్న హరితహారం మొక్కలు

- లాల్‌గడిమలక్‌పేట పరిధిలో వృదాగా పడివున్న మొక్కలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- నీరుగారుతోన్న ప్రభుత్వ లక్ష్యం


ఎండిపోయిన మొక్కలు

శామీర్‌పేట/మేడ్చల్ , జనవరి 03, మనంన్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం సదుద్దేశ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం నీరు గారిపోతోంది. హరితహారం పథకం కింద మొక్కలను గ్రామాలకు సరఫరా చేసి పచ్చని చెట్లతో రాష్ట్రాన్ని నందన వనంలా తీర్చిదిద్దాలన్న సీఎం కేసీఆర్ ఆశలు అడియాశలవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అందించిన మొక్కలు పట్టించుకునే నాదుడే లేక వెలవెల బోతున్నాయి.

అధికారుల ఆదేశాలు బేఖాతర్

గ్రామాల్లో మొక్కలను పెంచాలన్న ప్రభుత్వ అధికారుల ఆదేశాలు బేఖాతర్ అవుతున్నాయి. మొక్కల సంరక్షణ చూడాల్సిన పాలకులు కనీసం అటువైపు కన్నెతి చూడడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిసున్నారు. శామీర్‌పేట మండలం లాల్‌గడిమలక్‌పేట గ్రామ పంచాయతీ పరిధిలోని జనగరాయి వద్ద హరితహారం కింద తీసుకొచ్చిన మొక్కలు పట్టించుకునే నాదుడే లేక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామ పంచాయతీలోని పాలకులు కాని, అధికారులు కాని మొక్కలను పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలో నెల కొన్న సమస్యలను పరిష్కరించకపోవడమే కాకుండా కనీసం మొక్కలను కూడా పెంచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

బాలానగర్, జనవరి 3, మనం న్యూస్ : బాలానగర్ పరిధిలోని శ్రీశ్రీనగర్‌లో బుధవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎం.నరేష్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి మహిళలకు, దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. ప్రత్యేకంగా దళితుల కోసం పాఠశాలలు ప్రారంభించిన ఆమె బడుగు వర్గాల ప్రజలకు ఆరాధ్యనీయురాలన్నారు. ఎస్ఎఫ్ఐ కూకట్ పల్లి కార్యదర్శి సతీష్‌కుమార్, బాలానగర్ మండల అధ్యక్షుడు జి.చిన్న, కార్యదర్శి శ్రీతమ్, ఉపాధ్యక్షులు అరుణ్ యాదవ్, సూరజ్, గణేష్, లక్ష్మణ్, సహాయ కార్యదర్శులు గోపాల్, శ్రావణ్, కార్తీక్, సభ్యులు పృధ్వీ, నర్సింహ, పంజాబ్‌సింగ్, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

కెపిహెచ్‌బికాలనీలో...భారతదేశానికి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయు రాలుగా ప్రజల కు సేవలందించిన సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను కూకట్‌పల్లి జెఎన్‌టియులో టిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌వి జెఎన్‌టియు అధ్యక్షుడు ఓడపల్లి మధు, విద్యార్థి నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం మధు మాట్లాడుతూ పురుష లతో సమానంగా మహిళలు కూడా చదువుకోవాలని ఆ రోజుల్లో ఎన్నో పోరాటాలు చేసిన వీర వనిత సావిత్రి బాయి పూలే అన్నారు. మహిళలు చదువుకున్నప్పుడే వారికి సరైన న్యాయం జరుగుతుందని గళమెత్తిన వీర వనిత సావిత్రి అన్నారు. కార్యక్రమంలో జెఎన్ టియు నాయకులు రవినాయక్, వినయ్, సాయి, సంతోష్, సౌమ్య, శ్రీవిద్య, మేఘన, స్వాతి, కవిత పాల్గొన్నారు.


సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు


సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విద్యార్థి నాయకులు

జెఎన్‌టియుహెచ్‌కు సేవా రంగంలో అవార్డుల పంట

కెపిహెచ్‌బికాలనీ, జనవరి 3, మనం న్యూస్ : జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగంలో కేంద్రం ప్రకటించిన అత్యున్నత పురస్కారాలు అందుకున్న జెఎన్‌టియు కళాశాల వాలంటీర్లను వైస్ ఛాన్సలర్ వేణుగోపాల్‌రెడ్డి అభినందించారు. 2016-17 సంవత్సరానికి కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అందించిన ఎన్ఎస్ఎస్ అవార్డుల్లో జెఎన్‌టియు రెండు పురస్కారాలను దక్కించుకుంది. ఉత్తమ వాలంటరీ పురస్కారాలు జెఎన్‌టియు కళాశాలకు చెందిన ఏఈ లలిత్‌ఆదిత్య, ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్ అనురాగ్ గ్రూప్‌కు చెందిన మల్లేష్‌ను వరించాయి. పురస్కారాల విజేతలతో పాటు విసిని కలిసిన వారిలో ఎన్ఎస్ఎస్ జెఎన్‌టియు కోఆర్డినేటర్ సమ్మూలాల్, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసన్న కుమార్ విజేతలను అభినందించారు. ఈ ఆవార్డులను జైపూర్‌లో నిర్వహించనున్న జాతీయ యువజనోత్సవంలో ప్రదానం చేయనున్నారు.


వాలంటీర్లను అభినందిస్తున్న జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ వేణుగోపాల్‌రెడ్డి

షటిల్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 3, మనం న్యూస్ : ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఉత్సాహంగా పని చేసేందుకు క్రీడలు దోహద పడతాయని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం వీ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ బి బ్లాక్ ఆవరణలో షటిల్ బ్యాడ్మింటెన్ కోర్టును కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉద్యోగ జీవితంలో పాటు సాయంకాలం ఒక గంట ఆటలు ఆడినట్లయితే ఆరోగ్యంతో పాటు ఉల్లాసంగా ఉండవచ్చునని అన్నారు. కలెక్టరేట్‌లో స్థలం విశాలంగా ఉన్నప్పటికి ఆటలు ఆడతారని, షటిల్‌కోర్టు ఏర్పాటు చేసి ఉద్యోగులు ఆటలు ఆడుకునేందుకు అవకాశం కల్పించినందుకు అయిన టీఎన్‌జీఓ వారిని అభినందించారు క్రీడలను ప్రొత్సహించేందుకు ప్రత్యేకంగా ఆటల పోటీలను నిర్వహించాలని అన్నా రు.


షటిల్ బ్యాడ్మింటెన్ కోర్టును ప్రారంభించిన కలెక్టర్ ఎంవి రెడ్డి

ఈ క్రీడా పోటీలకు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ట్రోపీ అనే పేరు పెట్టాలని కలెక్టర్ సూచించారు.

హయత్‌నగర్ కీసర ఆర్‌టీసీ బస్సు ప్రారంభించిన కలెక్టర్

కలెక్టరేట్ వచ్చే ఉద్యోగుల సౌకర్యార్థం హయత్ నగర్, కీసర ఆర్‌టీసీ బస్సును జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి బుధవారం నాడు జెండా ఊపి ప్రారంభించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే ఉద్యోగులకు ఈ బస్సు వల్ల సమయం కలిసి రావడంతో పాటు సౌకర్య వంతంగా ఉంటుందన్నారు. హయత్‌నగర్ నుండి ఉదయం 8.30 గంటలకు బయలు దేరి ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌కు చేరకుంటుంది. ఈ సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లు, కండెక్టర్లను కలెక్టర్ అభినందించారు. టీఎన్‌జీఓ అధ్య క్షుడు రవిప్రకాశ్, కార్యదర్శి సంజీవరెడ్డి, డీఎంజీ హెచ్‌ఓ దాస్యానాయక్, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నగరంలో ఉదయం తొమ్మిది గంటలైనా కాని తొలగని పొగ మంచు



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టిఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి, జనవరి 3, మనం న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టిఆర్ఎస్ నాయకులు కత్తుల సోమనాథ్ రూపొందించిన క్యాలెండర్‌ను కూకట్‌పల్లి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేకల రమేష్, బొట్టు విష్ణు, పరిటాల శ్రీనివాస్, రమేష్, భాస్కర్‌గౌడ్, శ్రీకాంత్‌యాదవ్, మనోజ్‌యాదవ్, కళ్యాణ్ పాల్గొన్నారు.

మంద కృష్ణను వెంటనే విడుదల చేయాలి


ఆర్‌ఐకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జీడిమెట్ల, జనవరి 3, మనం న్యూస్ : మంద కృష్ణమాదిగను అక్రమంగా అరెస్టు చేయటం దారుణమని, వెంటనే ఆయను విడుదల చేయాలని యంఆర్‌పిఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు శిలువేరు శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం సూరారంలోని కుత్బుల్లాపూర్ మండల ఆర్ఐ.సుధాకర్‌కు యంఆర్‌పిఎస్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. మందకృష్ణను బేషరత్‌గా విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్‌రావ్, యాదగిరి, రవిమాదిగ, చిరంజీవిమాదిగ, రాజు పాల్గొన్నారు.

ఘనంగా టీఆర్ఎస్ నాయకుడి జన్మదిన వేడుకలు

కెపిహెచ్‌బికాలనీ, జనవరి 3, మనం న్యూస్ : బాలాజీ నగర్ డివిజన్ టిఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కార్పొరేటర్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పొరేటర్ కావ్యహరీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు.


జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కావ్యహరీష్‌రెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్

బాలాజీనగర్ వార్డ్ కార్యాలయంలో శ్రీవీరాంజనేయ, నీలకంఠేశ్వరస్వామి ఆలయ నిర్వాహకులు, భాగ్యసాయి ఏజెన్సీస్ నిర్వాహకులు రూపొందించిన క్యాలెండర్‌ను, డైరీని బాలాజీనగర్ కార్పొరేటర్ కావ్యహరీష్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరంలో కొత్త నిర్ణయాలతో ఆలయ అభివృద్ధి జరగాలని, ఏజెన్సీ మంచి వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు తులసిరెడ్డి, శ్రీలత, నాయకులు శ్రీను, రాజిరెడ్డి, వీరాంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు శ్రీదేవి, శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు రవి, గణేష్, నర్సారెడ్డి, రమాకుమారి, సరళ, శారద, చిట్టెమ్మ, కోటేశ్వర్‌రావు, చెన్నారెడ్డి, మహబూబ్, సత్యనారాయణ, దాసరి రమేష్ పాల్గొన్నారు.

గ్రేటర్‌లోనే ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తా

- కార్పొరే టర్ కాండూరి నరేంద్రాచార్య


రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కాండూరి

బాలానగర్, జనవరి 3, మనం న్యూస్ : బాలానగర్ డివిజన్‌ని గ్రేటర్‌లోనే ఆదర్శవంతమైన డివిజన్‌గా అభివృద్ధి చేస్తానని కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని బాలానగర్, వినాయక్‌నగర్, సాయినగర్‌లో చేపట్టిన రోడ్డు పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వినాయక్‌నగర్, రాజుకాలనీలో డ్రైనేజి పైప్‌లైన్ పనులు పూర్తి చేసిన అనంతరం రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఏఈ రషీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, వార్డు కమిటీ సభ్యులు సులోచనా రెడ్డి, చంద్రపాల్, శ్రీనివాస్, నాగేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రామాలయాన్ని సందర్శించిన చిన జీయర్‌స్వామి


భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న చిన్నజీయర్ స్వామి

కూకట్‌పల్లి, జనవరి 3, మనం న్యూస్ : శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి బుధవారం కూకట్‌పల్లిలో పునర్నిర్మాణంలో రామాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతన, భక్తి మార్గం ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. రోజురోజుకీ యాంత్రికంగా మారుతున్న జీవనశైలిలో దేవుని పట్ల ఆరాధనను దినచర్యగా మార్చుకోవటం ద్వారా అనేక రుగ్మతలను రూపుమాపే అవకాశం లభిస్తుందన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ఆయన నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలయ కమిటీ ఛైర్మన్ ఆనందరావు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజ మార్పు సాధ్యం



జీడిమెట్ల, జనవరి 3, మనం న్యూస్ : చదువుతోనే సమాజ మార్పు సాధ్యమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) రాష్ట్ర నాయకురాలు సుధ పేర్కొన్నారు. బుధవారం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారం 60గజాల ప్రాంతంలో సావిత్రిబాయిపూలె జయంతిని పురస్కరించుకుని అమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ చదువుల తల్లిగా సావిత్రిబాయిపూలేను ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యాభ్యాసం లేని ఆ రోజుల్లో తాను చదివి ఇతరులను విజ్ఞానవంతులను చేసిన ఘనత అమెదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు పద్మ,నీరజ, సుశీల, రమ, కుమారి, నాగమణి, యాదమ్మ, బాలమణి, ఉమాదేవి, సత్యవతి,తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

పేట్‌బషీరాబాద్, జనవరి 3, మనం న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తీవ్రంగా మారిన ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు స్థానిక ఎమ్మెల్యే కె.పి.వివేకానంద పేర్కొన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో ట్రాఫిక్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కుత్బుల్లాపూర్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణకు పక్కా ప్రణాళిక రూపొందించాలన్నారు. ఫర్మాస్ కంపెనీ వద్ద వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఐడీపీఎల్ చౌరస్తా, సూర్యనగర్ నుంచి పద్మానగర్ రింగురోడ్డు ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ వినోద్, సీఐలు అశోక్, రాములు, సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాస్, జీహెచ్ఎంసీ ప్రాజెక్టు ఈఈఎం వెంకట్‌రెడ్డి, డీఈఈ అరవింద్, ఏఈ వి.సతీష్, జిలా పరిషత్ వైస్ ఛైర్మన్ బి.ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


ట్రాఫిక్ అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే వివేక్

సఫ్దర్‌నగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

కూకట్‌పల్లి, జనవరి 3, మనం న్యూస్ : అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసు కున్నారు. దీంతో స్థానికులు పలు సమస్యలను కార్పొరేటర్ ముందు ఏకరువు పెట్టారు. ప్రధానంగా కలుషిత త్రాగునీరు సరఫరా అవుతుందని ఫిర్యాదు చేయ డంతో వాటర్ వర్క్స్ అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సఫ్దర్‌నగర్ అధ్యక్షుడు హమీద్, సలీం, మహ్మద్, సుల్తాన్‌బేగం, వినాయకరావు పాల్గొన్నారు.

తులసీనగర్‌లో యుజిడి పనుల పరిశీలన ...

డివిజన్‌లోని తులసీనగర్‌లో చేపట్టిన యుజిడి పనులను అల్లాపూర్ కార్పొరేటర్ సబిహాబేగం పరిశీలించారు. యుజిడి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం స్థానికులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీకి రోడ్డు సరిగా లేదని స్థానికులు ఫిర్యాదు చేయడంతో యుజిడి పనులు పూర్తి కాగానే సిసిరోడ్డు నిర్మాణ పనులను చేపడుతామని కార్పొరేటర్ స్థానికులకు హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో తులసినగర్ అధ్యక్షుడు సాంబయ్యగౌడ్, వినాయకరావు, సూర్య, చంద్ర, కిషన్‌సింగ్, పార్రంరెడ్డి, రమేష్‌సింగ్ పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సబిహాబేగం

ఓటర్ జాబితాలో పేర్లు తొలగించడం సిగ్గుచేటు

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, జనవరి 3, మనం న్యూస్ : ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లను తొలగించి మళ్లీ నమోదు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఓటర్ జాబితాలో అవకతవకలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ బిలు కలెక్టర్లు తమ ఇష్టారాజ్యంగా జియో ట్యాపింగ్ పేరుతో ఓట్లను తొలగించారని ఆరోపించారు. నియోజకవర్గంలో 7 లక్షల నాలుగు వేల ఓట్లు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం తెలివిగా కాంగ్రెస్ మద్దతుదార్ల ఓట్లను తీసి వేస్తుందని నిరసన వ్యక్తం చేశారు. ధర్నాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దమ్మని శ్రావణ్ కుమార్, టి.లక్ష్మా రెడ్డి, మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్యామ్‌గౌడ్, పులమ్మ, భాస్కర్‌గౌడ్, గుబ్బల లక్ష్మి నారాయణ, బుచ్చిరెడ్డి, బండి శ్రీను, సూర్యప్రభ, ఆర్.లక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహేందర్‌యాదవ్, గడ్డం రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


ఓటర్ జాబితా సవరించాలని వినతిపత్రం ఇస్తున్న శ్రీశైలంగౌడ్

బాలానగర్ ఎలిమ్ చర్చి ఉప కమిటీల ఏర్పాటు


చర్చి ఉప కమిటీలకు ఎన్నికైన సభ్యులు

బాలానగర్, జనవరి 3, మనం న్యూస్ : బాలానగర్ పరిధిలోని రాజు కాలనీలోని ఎలిమ్ ఎం.బి. చర్చి సంఘములో ఉప కమిటీలను ఎన్నుకున్నారు. చర్చి సర్వసభ్య సమావేశంలో ఉప కమిటీల ఎన్నిక ప్రక్రియ ప్రారంభం అయింది. సంఘం అధ్యక్షుడు ఎం.పి.ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి బి.సుదర్శనం పర్యవేక్షణలో ఎన్నిక జరిగింది. యూత్ కమిటీ ఛైర్మన్‌గా ఎం.జె.పరన్‌జ్యోతి, సహాయ ఛైర్మన్‌గా అనుదీప్, కార్యదర్శిగా జి.డెవీన, సహాయ కార్యదర్శిగా కీర్తి, కోశాధికారిగా మనోజ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా ఆశాజ్యోతి, దివ్య, కృప, అమూల్య, డానియేల్, సలహాదారుడిగా ఎం.జ్యోతిబాబు ఎన్నికయ్యారు. సండే స్కూల్ సూపరింటెండెంట్ టీచర్స్‌గా ఎం.ఝాన్సీ, పి.అనురాధ, బి.చైతన్య, బి.సంతోష, జి.హెప్సిబారాణి, బి.మరియమ్మ, ఎం.జె.సత్యవేద ఎన్నికయ్యారు. స్త్రీల సమాజం కమిటీ ఛైర్మన్‌గా బి.మరియమ్మ, కార్యదర్శిగా జి.హెప్సిబారాణి, సహాయ కార్యదర్శిగా సుశీలరాజేష్, కోశాధికారిగా ఎం.డి.నిరీక్షణ, సభ్యులుగా లలితాబెంజిమెన్, పి.డి.ఆంజిలినా, సి.హెచ్.విజయ, జె.చిన్నమ్మ, జి.రేవతి, పి.సునీత, సువర్ణమ్మ, అడ్వయిజర్‌గా ఎ.అన్నమ్మ ఎన్నికయ్యారు.

10
గురువారం
4 | జనవరి
2018
www.manamnews.com
మనం మార్గం



1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీ తోపాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) తెన్నేటి విశ్వనాథం
3) అయ్యదేవర కాళేశ్వరరావు
4) ఎర్నేని సుబ్రమణ్యం

2. కిందివాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
2) గైడ్ టు జాగ్రఫీ
3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ

3. ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్‌ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
1) 1784 2) 1786
3) 1788 4) 1792

4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్

5. కిందివాటిలో సరైన జత ఏది?
1) కాకినాడ బాంబు కేసు - ప్రతివాది వెంకట భయంకరాచారి
2) సీతానగర ఆశ్రమం - తూర్పుగోదావరి
3) చిదంబరం పిళ్లై - తిరునల్వేలి కేసు
4) పైవన్నీ సరైనవే

6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
1) దేశీయకొండ పట్టణం
2) వాలికొండాపురం
3) బేతవోలు 4) రేవతీ ద్వీపం

7. ఎవరిని వివాహమాడడంతో ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్‌కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
1) కేథరిన్ 2) మేరీ
3) ఇసబెల్లా 4) విక్టోరియా

8. పోర్చుగీసువారు గోవాను శ్రీకృష్ణదేవ రాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించారు?
1) 1509 2) 1510
3) 1515 4) 1527

9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ హెన్రీ హార్డింజ్
2) చార్లెస్ మెట్‌కాఫ్
3) లార్డ్ విలియం బెంటింక్
4) లార్డ్ ఎల్లెన్‌బరో

10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె.కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1914 2) 1916
3) 1918 4) 1920

11. మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభించినవారెవరు?
1) రెండో చార్లెస్ 2) రెండో జేమ్స్
3) ఐదో కింగ్ జార్జి 4) మొదటి చార్లెస్

12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశారు?
1) 1806 2) 1816
3) 1818 4) 1822

13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) మాగంటి అన్నపూర్ణమ్మ
3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
4) యామినీ పూర్ణతిలకం

14. కిందివారిలో బొబ్బిలి యుద్ధంతో సంబంధం లేనివారు?
1) తాండ్ర పాపారాయుడు
2) విజయరామరాజు
3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్

15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైనవారెవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) ఎ.సి.మజుందార్
3) మోతీలాల్ నెహ్రూ
4) చిత్తరంజన్‌దాస్

16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్

17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
1) 1950 ఏప్రిల్ 18
2) 1951 మే 16
3) 1950 మే 16
4) 1951 ఏప్రిల్ 18

18. గాంధీ - ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి5) ఎక్కడ జరిగింది?
1) వారణాసి 2) పూణె
3) వార్ధా 4) ఢిల్లీ

19. రాజసౌధముల నగరం అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
3) జైపూర్ 4) కలకత్తా

20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
1) మెహదీ నవాజ్‌జంగ్
2) వినాయకరావు కొరాట్కర్
3) దిగంబరరావు బిందూ
4) జి.ఎస్.మేల్కోటి

21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
1) హైదరాలీ 2) టిప్పుసుల్తాన్
3) నిజాం ఆలీఖాన్ 4) సలాబత్ జంగ్

22. వందేమాతరం ఉద్యమం సమయంలో 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
1) యూకో బ్యాంక్ 2) ఆంధ్రా బ్యాంక్
3) ఇండియన్ బ్యాంక్
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
1) ఆదోని 2) ముండ్లపాడు
3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ

24. స్వరాజ్ అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
1) 1906 2) 1908
3) 1909 4) 1910

25. యంగ్ బెంగాల్ ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1824 2) 1826
3) 1828 4) 1832

26. కిందివారిలో మహర్షి అనేది ఎవరి బిరుదు?
1) మోతీలాల్ నెహ్రూ
2) బులుసు సాంబమూర్తి
3) సి.రాజగోపాలాచారి 4) సి.ఆర్.దాస్

27. బెంగాల్ టైగర్ అని ఎవరిని పిలిచేవారు?
1) రాబర్ట్ క్లైవ్ 2) లార్డ్ కారన్‌వాలీస్
3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ

28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
1) 1813 చార్టర్ చట్టం
2) 1833 చార్టర్ చట్టం
3) 1781 జుడికేచర్ చట్టం
4) 1793 చార్టర్ చట్టం

29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్‌దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశారు?
1) ఒడిశా 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) బెంగాల్

30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ ఎవరు?
1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ

31. భారతదేశంలో విప్లవాల కేంద్రం అని పిలిచే ప్రాంతం ఏది?
1) దండి 2) చంపారన్
3) మీరట్ 4) కాన్పూర్

32. షాబందర్ అధికారి విధి?
1) అంత:పుర విషయాలు
2) విద్యా విషయాలు
3) ఓడరేవు విషయాలు
4) యుద్ధ విమానాలు

33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలివెళ్లిపోయారు?
1) 1954 2) 1959
3) 1961 4) 1962

34. శిశిరకుమార్ ఘోష్ అమృత్ బజార్ పత్రికను ఎక్కడి నుంచి ప్రచురించారు?
1) కలకత్తా 2) మద్రాస్
3) బొంబాయి 4) కాన్పూర్

35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటీష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
1) వెల్లస్లీ నిధి 2) బెంటింక్ నిధి
3) మెట్కాఫ్ నిధి 4) క్లైవ్ నిధి

36. పూనా ఒప్పందం అంటే?
1) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
2) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాలవారికి కేటాయింపు
4) షెడ్యూల్ కులాలవారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం

37. కిందివాటిలో సరైన జత ఏది?
1) యానాం - ఫ్రెంచ్
2) గోవా - పోర్చుగీసు
3) పులికాట్ - డచ్చి
4) పైవన్నీ సరైనవే

38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
1) సి.రాజగోపాలాచారి
2) లార్డ్ మౌంట్‌బాటన్
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) కె.ఎం.ఫణిక్కర్

39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
3) సికిందర్‌లోడి 4) ఇబ్రహీంలోడి

40. దాదాభాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
1) ది లండన్ ఇండియన్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
4) లండన్ పార్సీ సొసైటీ

41. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలిగా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
1) 1905 2) 1907
3) 1910 4) 1912

42. పాలేరు అనే నాటకం రాసిందెవరు?
1) ఎండ్మూరి సుధాకర్
2) కత్తి పద్మారావు
3) బొజ్జా తారకం 4) బోయి భీమన్న

43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
1) పోర్చుగీసువారు 2) డచ్చివారు
3) బ్రిటిషర్లు 4) ఫ్రెంచ్‌వారు

44. కిందివాటిలో సరికాని జత ఏది?
1) ప్రఫుల్ల చంద్రరాయ్ - బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
2) కామన్‌వీల్ పత్రిక - అనిబిసెంట్
3) ప్రాచ్య కళల అధ్యయన కేంద్రం - అవనీంద్రనాథ్ ఠాగూర్
4) రిప్పన్ కళాశాల సాపన - డబ్ల్యూసీ బెనర్జీ

45. పోర్చుగీసువారితోపాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
1) హ్యూజినాట్స్ 2) ప్యూరిటర్లు
3) టాబరెట్లు 4) జెస్యూట్లు

46. మైకెల్ మధుసూధన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
1) కన్నడం 2) బెంగాలీ
3) పంజాబీ 4) ఒరియా

47. ఇంగ్లీష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
1) మొదటి షా ఆలం
2) బహదూర్‌షా జాఫర్
3) ఔరంగజేబు 4) షాజహాన్

48. అమర్ సోనార్ బంగ్లా గీతాన్ని రాసినవారెవరు?
1) మైకెల్ మధుసూదన్ దత్
2) ముల్కరాజ్ ఆనంద్
3) దీనబంధు మిత్ర
4) రవీంద్రనాథ్ ఠాగూర్

49. ఇంగ్లండ్‌లో ఉన్న ఇండియన్ హౌస్ ఎవరి కార్యాలయం పేరు?
1) ఎస్ఏ డాంగే 2) వి.డి.సావర్కర్
3) దాదాభాయ్ నౌరోజీ
4) శ్యాంజీ కృష్ణవర్మ

50. 1930లో ముస్లింలీగ్ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
1) పాట్నా 2) అలహాబాద్
3) లాహోర్ 4) ఢాకా

51. కలకత్తా చీకటి గది ఉదంతం నాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) వర్సిటార్ 2) రాబర్ట్ క్లైవ్
3) వాట్సన్ 4) డ్రేక్

52. కిందివాటిలో సరైన జత ఏది?
1) రామ్‌గడ్ ఐఎన్‌సీ - 1940
2) సేనాపతి బాపట్ - అభినవ భారతి
3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య - పల్లిపాడు ఆశ్రమం
4) పైవన్నీ సరైనవే

53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
1) 1764 అక్టోబర్ 22
2) 1791 నవంబర్ 16
3) 1757 ఆగస్టు 12
4) 1765 జూన్ 20

54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
1) రామ్సే మెక్‌డోనాల్డ్
2) లాయిడ్ జార్జి
3) గ్లాడ్‌స్టోన్ 4) స్టాన్లీ బాల్డ్విన్

55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
1) లాంగల్ 2) ది సోషలిస్ట్
3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 1; 5) 4; 6) 2; 7) 1; 8) 2; 9) 1; 10) 2; 11) 3; 12) 3; 14) 4; 15) 4; 16) 2; 17) 4; 18) 4; 19) 4; 20) 3; 21) 2; 22) 3; 23)4; 24) 1; 25) 1; 26) 2; 27) 4; 28) 3; 29) 2; 30) 2; 31) 4; 32) 3; 33) 1; 34) 1; 35) 4; 36) 3; 37) 4; 38) 2; 39) 3; 40) 1; 41) 2; 42) 4; 43) 1; 44) 4; 45) 4; 46) 2; 47) 3; 48) 4; 49) 4; 50) 2; 51) 4; 52) 4; 53) 1; 54) 2; 55) 2.

అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

బయాలజీ

1. పురుషుల్లో ఊపిరితిత్తుల సంకోచ - సడలికలకు తోడ్పడే అవయం ఏది?
1) గ్రసని 2) వాయునాళం
3) పక్కటెముకలు 4) విభాజక పటలం

2. ప్రయోగశాలల్లో ఉపయోగించే లిట్మస్ పేపర్‌ను దేనితో తయారుచేస్తారు?
1) మష్రూమ్స్ 2) డయాటమ్స్
3) లైకెన్లు 4) వృక్ష ప్లవకాలు

3. కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?
1) నోరు 2) ఆహార వాహిక
3) జీర్ణాశయం 4) చిన్న పేగు

4. మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అని పిలుస్తారు? ఇవి కింద పేర్కొన్న వాటిలో దేనిలో లోపించి ఉంటాయి?
1) కేంద్రక పూర్వజీవులు
2) పక్వ ఆర్‌బీసీలు
3) నిజకేంద్రక జీవులు 4) 1, 2

5. హృదయ స్పందన, వాంతులు, తుమ్ములు, దగ్గు, మింగడం లాంటి చర్యలు మెదడులోని ఏ విభాగం ఆధీనంలో ఉంటాయి?
1) మజ్జాముఖం (మెడుల్లా అబ్లాంగేటా)
2) వెన్నుపాము
3) అనుమస్తిష్కం 4) మస్తిష్కం

6. భూమిని శుభ్రపరిచే జీవులు (స్కావెంజర్స్ ఆఫ్ ఎర్త్) అని వేటిని పిలుస్తారు?
1) శైవలాలు 2) బ్యాక్టీరియా
3) డయాటమ్స్ 4) వృక్ష ప్లవకాలు

7. సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగించే లవంగాలు మొక్కలోని ఏ భాగానికి చెందినవి?
1) ఆకులు 2) కాండం 3) మొగ్గలు
4) ఎండిన విప్పారని పూమొగ్గలు

8. ఎరాయిడ్లలో పరాగ సంపర్కానికి సహాయపడేవి ఏవి?
1) నత్తలు 2) తేనెటీగలు
3) పాములు 4) మాత్‌లు

9. పక్షులు, గబ్బిలం రెండూ ఎగిరే జీవులే. కానీ, ఆ రెండింటికి మధ్య భేదం?
1) విభాజక పటలం
2) గుండెలో నాలుగు గదులు
3) రెక్కలు 4) మెదడు

10. లైసోజోమ్‌లు ఎక్కువగా ఉండే కణాలు?
1) ఎర్రరక్త కణాలు 2) విసర్జక కణాలు
3) గ్రంథి కణాలు 4) జీర్ణక్రియ కణాలు

11. వృక్ష కణంలో మాత్రమే ఉండే కణాంగాలు ఏవి?
1) గాల్గీ సంక్లిష్టాలు
2) మైటోకాండ్రియా
3) ప్లాస్టిడ్లు 4) ప్లాస్మిడ్లు

12. ఆకర్షణ పత్రాలు, ఫలాలు.. పసుపు, నారింజ రంగులో ఉండటానికి కారణం?
1) ల్యూకోప్లాస్ట్‌లు 2) అమైలోప్లాస్ట్‌లు
3) క్రొమోప్లాస్ట్‌లు 4) క్లోరోప్లాస్ట్‌లు

13. కిందివాటిలో క్రోమోజోమ్‌లకు సంబంధించిన క్రియ ఏది?
1) శరీర పెరుగుదల 2) శ్వాసక్రియ
3) శోషణం 4) అనువంశికం

14. DNAలో ఉండే RNAలో లేనిది ఏది?
1) అడినిన్ 2) గ్వానైన్
3) థైమిన్ 4) సైటోసిన్

15. m-RNA సంశ్లేషణ చెందే విధానాన్ని ఏమంటారు?
1) ప్రతికృతి 2) అనువాదం
3) ట్రాన్స్‌లొకేషన్ 4) అనులేఖనం

16. వేరు కొనలో ఒక కణం నుంచి 128 కణాలు ఏర్పడటానికి ఎన్ని సమ విభజనలు జరగాలి?
1) 128 2) 127
3) 64 4) 32

17. కణ విభజనలోని ఏ దశలో DNA రెట్టింపు అవుతుంది?
1) G-1 దశ 2) S-దశ
3) G-2 దశ 4) మధ్యస్థ దశ

18. క్షయకరణ విభజనలో పారగతి జరిగే దశ?
1) డిప్లోటీన్ 2) జైగోటీన్
3) పాకిటీన్ 4) డయాకైనెసిస్

19. కణజాల వర్ధనం అనే భావన గురించి పేర్కొన్నవారు?
1) హవ్‌మిస్టర్ 2) హేబర్‌లాంట్
3) హన్‌స్టయిన్ 4) హన్నిగ్

20. కణజాల వర్ధనంలో అర్థఘన యానకాన్ని తయారుచేయడానికి కావాల్సిన పదార్థం?
1) అగార్-అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

21. కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వ రేఖ

22. జతపరచండి
కణజాలం
i) స్థూలకోణ కణజాలం
ii) దృఢ కణజాలం
iii) దారువు
iv) పోషక కణజాలం
విధులు
a) నిర్జీవ యాంత్రిక కణజాలం
b) సజీవ యాంత్రిక కణజాలం
c) నీటి రవాణా
d) ఆహార పదార్థాల రవాణా
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-c, iv-d
3) i-d, ii-c, iii-b, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

23. మొక్కల్లో పార్శ్వ వేర్లు దేని నుంచి ఉద్భవిస్తాయి?
1) బాహ్యచర్మం 2) అంతశ్చర్మం
3) పరిచక్రం 4) దవ్వ

24. కాస్పేరియన్ మందాలు ఉండటం దేని ముఖ్య లక్షణం?
1) పరిచక్రం 2) బాహ్యచర్మం
3) అంతశ్చర్మం 4) దవ్వ

25. పారిశ్రామికంగా ఏ మొక్క నుంచి బెండును ఉత్పత్తి చేస్తున్నారు?
1) యూకలిప్టస్ 2) ఓక్ వృక్షం
3) రావి 4) వెదురు

26. బెండు కణాల్లో ఉన్న కణ కవచం దేనితో నిర్మితమవుతుంది?
1) సెల్యులోజ్ 2) కైటిన్
3) సుబరిన్ 4) క్యూటిన్

27. ఆపిల్‌లో తినగలిగే భాగ స్వరూపం?
1) మధ్య ఫలకవచం 2) బీజదళాలు
3) పుష్పాసనం 4) అంత: ఫలకవచం

28. జీడి మామిడి పలంలో తినగలిగే భాగం స్వరూపం?
1) బీజ కవచం 2) పుష్పాసనం
3) మధ్య ఫలకవచం 4) పుష్పవృంతం

29. కొన్ని ఫలాలు వాటి తినగలిగే భాగాలకు సంబంధించి సరైన జత?
ఎ) మృదుఫలం - వంగ - పూర్తి ఫలం
బి) హెస్పరీడియం - నిమ్మ - అంతఃఫల కవచంపైన ఉండే రసయుత కేశాలు
సి) టెంక ఉన్న ఫలం - కొబ్బరి - కణ ద్రవయుత అంకురచ్ఛదం
డి) లోమేంటం - చింత - పూర్తి పటం
1) ఎ, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

30. అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?
1) స్ట్రెగా 2) రఫ్లీషియా
3) ఒరబాంకి 4) సాంటలమ్

31. సాంటలమ్ ఆల్బ్.. చిన్న మొక్క దశలో ఏ విధంగా ఉంటుంది?
1) సంపూర్ణ కాండ పరాన్న జీవి
2) సంపూర్ణ వేరు పరాన్నజీవి
3) పాక్షిక వేరు పరాన్న జీవి
4) పాక్షిక కాండ పరాన్న జీవి

32. హ్యూగోడీవ్రీస్.. మొదటిసారిగా ఉత్పరివర్తనాలను దేనిలో గమనించారు?
1) మొక్కజొన్న 2) ఈనోథీరా
3) డ్రొసోఫిలా 4) బార్లీ

33. జతపరచండి
ఫైటో హార్మోన్లు
i) జిబ్బరెల్లిన్లు ii) ఆక్సిన్లు
iii) ఇథిలీన్ iv) సైటోకైనిన్లు
ప్రభావం
a) రిచ్‌మాండ్ లాంగ్ ప్రభావం
b) ట్రిపుల్ అనుక్రియ పెరుగుదల
c) బార్లీ విత్తనాలు మొలకెత్తడం
d) అగ్రాధిక్యత
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-b, ii-d, iii-c, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

34. బ్యాక్టీరియాలో జన్యు పున:సంయోజనం (ప్రత్యుత్పత్తి) ఎన్ని విధాలుగా జరుగుతుంది?
ఎ) సంయుగ్మం బి) జన్యు పరివర్తనం
సి) జన్యు వాహనం
1) ఎ, బి, సి 2) ఎ
3) బి, సి 4) ఎ, సి

35. నిశ్చితం (A): పూతికాహార బ్యాక్టీరియాలను ప్రకృతిలోని పారిశుధ్య పనివారు అని పిలుస్తారు.
కారణం(R): ఇవి పరిసరాలను పరిశుభ్రం చేస్తాయి.
1) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A), (R)లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

36. జతపరచండి.
వైరస్ రకం
i) బ్యాక్టీరియోఫాజ్ ii) మైకోఫాజ్
iii) జైమోఫాజ్ iv) సయనోఫాజ్
దాడి చేసే అతిథేయి
a) శిలీంధ్రాలు
b) సయనో బ్యాక్టీరియాలు
c) బ్యాక్టీరియాలు d) జంతువులు
e) ఈస్ట్
1) i-b, ii-e, iii-a, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-a, iii-c, iv-b

37. నిశ్చితం (A): వైరస్‌లను న్యూక్లియో ప్రొటీన్ రేణువులు అంటారు.
కారణం (R): ఇవి ప్రోటీన్లు, కేంద్రకామ్లాలతో తయారవుతాయి.
1) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

38. జతపరచండి.
జాబితా-1
i) హైడ్రోపోనిక్స్
ii) బాష్పోత్సేక నిరోధం
iii) స్టోటో ఎక్టివ్
iv) గర్డలింగ్ ప్రయోగం
జాబితా-2
a) ద్రవోద్గమంలో దారువు పాల్గొంటుందని నిరూపించడం
b) పత్ర రంధ్రాలు మూసుకోవడాన్ని ప్రేరేపించడం
c) మృత్తికా రహిత మొక్కల వర్ధనం
d) పత్ర రంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
e) పత్రరంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-c, ii-d, iii-b, iv-a
4) i-c, ii-a, iii-b, iv-d

39. ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ యాంటీ బయోటిక్స్ ఔషధాలను (వినియోగ అవసరాలను బట్టి) ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
1) యాక్సెస్ గ్రూప్ (అమాక్సి సిలిన్)
2) వాచ్ గ్రూప్ (సిప్రోఫ్లాక్సాసిన్)
3) రిజర్వ్ గ్రూప్ (కొలిస్టిన్, సెవలోస్పోరిన్)
4) పైవన్నీ

40. జతపర్చండి
పరాన్న జీవులు
i) ఎంటమీబా హిస్టోలిటికా
ii) ట్రిపనోమా గాంబియన్సీ
iii) ప్లాస్మోడియం వైవాక్స్
iv) వుచరేరియా బ్రాన్‌క్రాఫ్టి
వ్యాధులు
a) అతి నిద్ర
b) అమీబిక్ డిసెంట్రీ
c) మలేరియా
d) ఆంత్రాక్స్
e) బోదకాలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-d, iv-e
3) i-b, ii-a, iii-c, iv-e
4) i-c, ii-b, iii-d, iv-e

41. జతపరచండి
జాబితా-1
i) హెర్పటాలజీ ii) ఇక్తియాలజీ
iii) ఫ్రినాలజీ iv) ఇథాలజీ
జాబితా-2
a) మెదడు అధ్యయనం
b) చేపల అధ్యయనం
c) సరీసృపాల అధ్యయనం
d) ఆవరణ శాస్త్రం
e) జంతువుల ప్రవర్తన అధ్యయనం
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-e
3) i-c, ii-b, iii-a, iv-d
4) i-c, ii-a, iii-b, iv-e

42. కిందివాటిలో ముఖ బాహ్య జీర్ణక్రియ ఉన్న జీవి ఏది?
1) బొద్దింక 2) సముద్ర నక్షత్రం
3) జలగ 4) హైలా

43. కిందివాటిలో సరికాని జత ఏది?
ఎ) ఎడ్రినలిన్ - బీపీకి కారణమైన హార్మోన్
బి) ఆక్సిటోసిన్ - పాల ఉత్పత్తికి తోడ్పడే హార్మోన్
సి) థైరాక్సిన్ - చిరుకప్ప రూప విక్రియకు తోడ్పడుతుంది
1) ఎ, బి, సి 2) బి
3) ఎ, సి 4) ఎ, బి

44. ప్రాణాంతకమైన (మాలిగ్నెంట్) మలేరియాకు కారణం?
1) ప్లాస్మోడియా మలేరియే
2) ప్లా-పాల్సీపెరం
3) ప్లా-ఓవేలి 4) ప్లా-వైవాక్స్

45. కిందివాటిలో టైఫాయిడ్ లక్షణం కానిది ఏది?
1) లో పల్స్‌రేట్, హై ఫీవర్
2) పొత్తి కడుపులో నొప్పి, హైపల్స్‌రేట్
3) లో పల్స్‌రేట్‌తోపాటు తరచుగా మల విసర్జన
4) 1, 2

46. బోదకాలు వ్యాధి దేనివల్ల వస్తుంది?
1) ప్రోటోజువా పరాన్నజీవి
2) బ్యాక్టీరియా 3) వైరస్
4) హెల్మింథిస్ పరాన్నజీవి

47. కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి ఏది?
ఎ) హన్‌సన్స్ డిసీజ్
బి) మీజిల్స్ సి) ఎల్లో ఫీవర్
డి) లాక్‌జా ఇ) ఊపింగ్‌కాఫ్
ఎఫ్) ఫ్లూ
1) ఎ, డి, ఇ 2) ఎ, బి, సి
3) ఎ, డి, ఎఫ్
4) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్

48. జతపరచండి.
ఆల్కలాయిడ్స్ మొక్కలు
i) ఎల్‌ఎస్‌డి a) ఎరిత్రోక్సిలాన్
ii) కెఫిన్ b) కాఫియా అరాబికా
iii) కొకైన్ c) కెన్నాబిస్
iv) హసిస్ d) ఎర్గాట్
e) కమెల్లియా సయనెన్సిస్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-d, ii-a, iii-b, iv-c
4) i-b, ii-c, iii-d, iv-c

49. పొగాకు నుంచి లభించే నికోటిన్ దేన్ని విడుదల చేయడం ద్వారా కేంద్ర నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది?
1) డోపమైన్ 2) అడ్రినలిన్
3) హిస్టమిన్ 4) సెరటోనిన్

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 4; 5) 1; 6) 2; 7) 4; 8) 1; 9) 1; 10) 4; 11) 3; 12) 3; 13) 4; 14) 3; 15) 4; 16) 2; 17) 2; 18) 3; 19) 2; 20) 1; 21) 2; 22) 2; 23) 3; 24) 3; 25) 2; 26) 3; 27) 3; 28) 4; 29) 3; 30) 2; 31) 3; 32) 2; 33) 4; 34) 1; 35) 1; 36) 4; 37) 1; 38) 3; 39) 4; 40) 3; 41) 2; 42) 2; 43) 2; 44) 2; 45) 2; 46) 4; 47) 1; 48) 2; 49) 2.

పీఆర్‌టీయు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

బషిరాబాద్ జనవరి 3 మనం న్యూస్: బషిరాబాద్ మండల పరిధి లోని పిఆర్‌టియు వారి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ బషిరాబా ద్ ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఎంపిపి వారి చేతు ల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశంలో కరుణ ప్రసా ద్, యంపిటిసి నరేష్, నాగేంద్రాయ్య, ఎంపిడిఓ ఉమా దేవి, పిఆర్‌టి యు అధ్యక్షులు రవికాంత్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

15 వరకు రేషన్ సరుకులు

వికారాబాద్ జనవరి 3 మనం న్యూస్ : ఇందు మూలముగా ఆహార బధ్రతా కార్డు లబ్దిదారుకు దుకాణాదారులకు అందరికి తెలియజేయునది ఏమనగా 2018 మాసమునకుగాను రేషన్ సరుకులను కేటాయించుట జరిగింది. కావున కార్డు లబ్ది దారులకు తేది: 15 జనవరి 2018 వరకు తమ రేషన్ సరుకులను పొందగలరని ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధముగా చౌకధ రల దుకాణ దారులు నిత్యావసర సరుకులను 15 వరకు పంపిణీ చేయవలసినదిగా ఆదేశిం చడం జరిగింది. సరుకుల పంపిణీ పూర్తియ్యే వరకు దుకాణాదారులు తమ దుకాణములను ఉదయం: 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4: 00 గంటల నుండి తెరిచి వుంచ వలసినదిగా ఆదేశించడమైనది. గోదాముల నుండి సరుకులు వచ్చువరకు తమ వద్దవున్న సరుకుల నిల్వలతో పంపిణీ చేయవల సినదిగా ఆదేశించడమైనది. ఎవరైనా అర్హతవున్న లబ్దిదారులకు సక్రమం గా రేషన్ సరుకుల పంపిణీ దుకాణముల ముందు ఖచ్చిగముగా సరుకుల వివరములు, ఆఖరి వివరమును తెలుపు బోర్డులను వుంచవలెను .

ప్లెక్సీలను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

- కమిషనర్ బోగేశ్వర్లు



కమిషనర్ బోగేశ్వర్లు

తాండూరు టౌన్, జనవరి 3(మనంన్యూస్): పట్టణంలో ప్లెక్సీ లను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిష నర్ బోగేశ్వర్లు బుధవారం హెచ్చరి ంచారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రధాన రోడ్డు మార్గంలో ప్లెక్సీల ఏర్పాటులను నిషేధించినట్లు ఆయన తెలిపారు.అనుమతులు లేకుండా ప్లెక్సీలను ఏర్పాటు చేయడం గాని, ప్లెక్సీల ఏర్పాటుకు అనుమతి కూడా ఇవ్వమని ఆయన స్పష్టంచేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో భాగంగా ఇళ్లలోనే తడి,పొడి చెత్తలను ఏర్పా టు చేసి సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు.ప్లాస్టిక్ వస్తువు లను,కవర్లను వినియోగి ంచినా,అమ్మకాలుజరిపినాజరిమాన విధిస్తామన్నారు.

ప్రజల మద్య సెల్ టవర్‌ను ఏర్పాటు చేయొద్దు

- యాలాల టిడిపి మండల కార్యదర్శి ఎర్ర హనుమంతు

తాండూరు టౌన్,జనవరి 3(మనంన్యూస్) : ప్రజల మద్య సెల్‌ఫోన్ టవర్‌ను ఏర్పాటు చేయొద్దని తెలుగుదేశం పార్టీ యాలాల మండల కార్యదర్శి ఎర్ర హనుమంతు అన్నారు.బుధవారం మండల తహసీల్దార్ మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో సెల్‌పోన్ టవర్ ఏర్పాటుకు సిద్దం చేశారు. దీంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రేడియేషన్ సమస్య వల్లన ప్రజలు , చిన్నపిల్లలు అనేక ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, దీనిని గ్రామానికిదూరం లో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు ఇబ్బంది కల్గించేవిధంగా ఏర్పాటు చేస్తున్న సెల్‌టవర్‌ను దూరంగా ఉంచాలని వినతిపత్రంలో కోరారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఉంటే ఏర్పాటు చేయకుండా చూస్తామని వారితో అనానరు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఎ.రాములు, ఆర్.కాశప్ప, తదితరులు ఉన్నారు.

ముస్లింలకు కమ్యూనిటి హాల్

- మైనార్టీల సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం
- డిప్యూటీ సీఎం మహమూద్ అలీ
- మంత్రి మహేందర్ రెడ్డి

కొడంగల్, జనవరి 03, మనం న్యూస్: కొడం గల్ నియోజవర్గ కేంద్రంలోని కొడంగల్ షాదీఖా ణ ప్రదేశంలో బుదవారం నాడు మద్యాహ్నం రాష్ట్ర డిప్యుటి సిఎం మహముద్ అలీ ముస్లిం సోదరులకు 25,లక్షల రూపాయల కమ్యూనిటీ భవన నిర్మా ణలకు శంకుస్థాపన చేశారు. ముందుగా పట్టణం లోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లడుతు ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, అభిమానులకు, నాయకులకు, కార్యకార్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ, జనవరి 1 నుండి 24 గంటల నిరంతర విద్యుత్‌ను అందిస్తామన్నా హామిని నేరవేర్చడంతో ప్రతిపక్ష పార్టీలకు ఏమి మాట్ల డాలో తెలియక అనవస సరమైనా విమర్శలు చేయ డం సగ్గుచెట నారు. మం త్రి మహేందర్ రెడ్డి మాట్ల డుతు రాష్ట్రంలో మైనారి టీ సంక్షేమం, అభివృద్ధి గతంలో ఎన్నాడు లేని విధంగా సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయల నిధుల తో చేపట్టారన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం మహముద్ అలీ, మంత్రి మహేందర్ రెడ్డిలు 102 మంది ముస్లీం మత పెద్ద లకు ఇమాం, మోజ ంలకు 12,లక్షల వేతనాల చెక్కులను అందించారు. ఈ సమావేశంలో తెలం గాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చేర్మేన్ సలీం, ఎంఎల్సీ నరేందర్ రెడ్డి, మాజి ఎంఎల్ఎ గురునాథ్ రెడ్డి , మాజి ఎంపీ పీ ముద్దప్ప, మాజి జడ్‌పీ వైస్ చేర్మేన్ క్రిష్ణ, మాజి జడ్పిటీసీ సలీం, ఎంపీటీసీ బాస్కర్, టీఆర్ఎస్‌వి వికారాబాద్ జిల్లా కొఆర్డినేటర్ కొట్ల మహిపాల్ ముదిరాజ్,మదు యాదవ్ తదితరులు పాల్గోన్నారు.



ముస్లిం మత పెద్దలకు ఇమాం, మోజలంలకు చెక్కులు అందిస్తున్నా మంత్రులు

భగవంతునిపై భక్తి భావంపెరుగుతుంది

మంత్రి మహేందర్‌రెడ్డి వెల్లడి

తాండూరులో

తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ ఆడిటోరియంలో శ్రీ విష్ణుసహస్ర నామ అఖండ పారాయణ ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం మహి ళలతో అఖండపారాయణం చేపట్టారు. ఈ కార్యక్రమం గత నెల 28న గీతాస త్సంగ్ సమితి తాండూరు శాఖ ఆధ్వర్యంలోఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.బుధవారం మంత్రి మహేందర్‌రెడ్డి ముగింపు సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. అందులో భాగంగాప్రతి రోజు ఒక్క కార్యక్రమం చేస్తు బుధ వారం రోజున అధిక సంఖ్యలో మహిళలు పాలొ గ్నడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఇటువ ంటి కార్యక్రమాల ద్వారా మనస్సు ఈ కార్య క్రమంలో పలు పీఠాలకు చెందిన మాతా జీలు, మహిళా సంఘం అధ్యక్షులు, నేతలు, మాతా జీలు చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అంతకు ముం దు గంగాపురం మల్లప్పస్వామి, విద్యానం దగిరి స్వామిలను మంత్రి మహేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గీతాపా రాయణ మందిరానికి స్థలాన్ని కేటాయిస్తామని మం త్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సి పల్ చైర్మన్ విజయలక్ష్మీ, పలువురు పీఠాధిపతులు, మాతాజీలు,టీఆర్ఎస్, శ్రేణులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళలను ఇబ్బంది పెట్టొద్దు

- టిడిపి ఫ్లోర్‌లీడర్ సుమిత్‌గౌడ్

తాండూరు టౌన్, జనవరి 3(మనంన్యూస్): మహిళలను ఇబ్బంది పెట్టడం ఎందుకని టిడిపి ఫ్లోర్‌లీడర్ సుమిత్‌గౌడ్ అన్నారు.బుధవారం మున్సిపల్ కార్యాల యానికి పొదుపు సంఘాల మహిళలు పెద్దసంఖ్యలో తరలి రావడంతోకార్యా లయంలో ఎక్కడ చూసిన మహిళలే దర్శనమి చ్చారు.వీరంతా ఆంధ్రాబ్యాంకులో రుణాల కోసం దరఖాస్తు చేసుకుని మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. వీరురావడానికి ఐకేపి సిబ్బంది రావాలని పిలిపు ఇవ్వడంతోనే వచ్చానని తెలిపారు.ఉదయం 11గం టలకు కార్యాలయం మహిళలతో దర్శనం ఇవ్వడంతో ఆఅక్కడికి వెళ్లి టిడిపి ఫ్లోర్‌లీడర్ సుమిత్‌గౌడ్ మహిళలను ఎందు కువచ్చారని అడిగి తెలుసు కున్నారు.దీంతో ఐకేపి అధికా రులు రావలని చెప్పడంతో వచ్చా మని సమాధానం ఇచ్చారుదీంతో ఐకేపి అధికా రులతో మాట్లాఅడుతూ ఇలా ఒకేసారి మహిళా సంఘాల సభ్యులను పిలిచి ఇబ్బంది పెట్టడం ఏమిటని సిబ్బందిపై మండిపడ్డారు. వీరిని విడత ల వారిగా పిలిచి లోన్‌ల వివరాలను తెలియ జేయవచ్చు అని వారికి సూచన చేశారు.ఈ విధంగా మహిళలు ఒకేసారి కనిపియడంతో కార్యాలయానికి వచ్చిన వారు ఏమి జరు గుతు ందోనని కార్యాలయం వైపు ఆశ్చర్యంగాచూశారు.

పీఆర్‌టీయు క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

బంట్వారం జనవరి 03 మనం న్యూస్: మంట్వారం మండల పరిషత్ కార్యాలయం ముందు పిఆర్‌టియు 2018 నూతన క్యాలెండర్ ను ఎంపిపి సుజాత బాస్వరాజ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలి.

విధి నిర్వహణలో ఖచ్చితంగా ఉంటు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మండలములోని 10వ తరగతి విద్యార్థులపై ఎక్కువ దృష్టి సారించి మెరుగైన ఫలితాలను సాధించే దిశలో ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు ఉన్న మేము ముందు ఉంటామని తెలిపారు. మండల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి రవిందర్ రెడ్డి, రాజరత్నం మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ వెంటనే ప్రకటించి అర్హతగల ఉపాధ్యా యులకు ప్రమోషన్‌లు కల్పించాలని, వేసవి సెలవులపై బదిలీలు ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు సభ్యు లు, కార్యకర్తలు రవి కుమార్ నాయక్, ప్రసాద్, బంగారు బాబు, తుకారామ్, యాదయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దళారుల చేతిలో నష్టపోతున్న రైతులు



వికారాబాద్ జనవరి 1 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, పరిగి, తాండూ ర్, కొడంగల్ నియోజకవర్గాల్లోని గ్రామాలలో 4 వేల నుండి 5 వేల ఎకరాలలో ఉల్లిసాగు చేశారు. వికారాబాద్ పరిధిలోని వివిధ మండలాలలో అధికంగా సాగు చేస్తున్నారు. మర్పల్లి, ధారూర్, బంట్వారం, మోమిన్‌పేట్, పరిగి, కుల్కచర్ల, దోమ, పూడూర్, బొంబరాస్‌పేట్, కోడంగల్ పలు మండలాలలో వందల ఎకరాలలో పండిస్తున్నారు. కాని ఉల్లి పంట చేతికి వచ్చే సరికి ఉల్లి రైతులకు సరియైన ధరలు లేక కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆందోళన చెందుతు న్నారు. మద్య ధళారులు రైతుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముతున్నారు.రైతులకు అందు బాటులో ఉల్లి నిల్వాకు గోదాములు, నిల్వ చేసుకునే సమార్థం లేక చేసిన అప్పులు తొందరగా తీర్చాలనే ఉద్దేశంతో ఉల్లి పంటను తెచ్చి మార్కెట్‌లో అమ్మగా సరియైన ధర లేక మధ్యతరగతి కుటుంబాలకు ఉల్లి ధర చూడగానే కన్నీళ్ళు వస్తున్నాయాని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో సాగు చేసిన దిగుబడులు వచ్చిన ఆ సమయంలో ధర లేనందున అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ధళారులకు ఉల్లి రైతులు ఎంతో కొంతకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం పక్క రాష్టం నుండి దళారులు ఉల్లి తీసుకుని వచ్చి వ్యాపారం చేసిన అక్కడ నుండి ఇక్కడ వచ్చే వరకు ట్రాన్స్‌పోర్ట్ ధరతో కలిపి అంతే ధర పలుకుతుందని ఉల్లి చిరు వ్యాపారులు పలుకుతున్నారు.

బ్రాహ్మణులని ఆదుకొని.. కేసీఆర్ చరిత్రలో నిలిచారు



తెలంగాణ అర్చక సమాఖ్య 2018 డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉప్పల్ జోన్,జనవరి 3 (మనం న్యూస్) : హబ్సిగూడ రామాలయంలో తెలంగాణ అర్చక సమాఖ్య నూతన సంవత్సర 2018 డైరీని ఆవిష్కరించారు. ఈ డైరి అవిష్కరణ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ విచ్చేశారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడ ుతూ... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ అర్చక సంక్షేమానికి... వెల్ఫేర్ బోర్డుకు 100 కోట్లు కేటాయించారని తెలిపారు. అర్చకుల పిల్లలకు వివాహములకు గృహ నిర్మాణాలకు ఉపనయనాలకు నిధులు కేటాయించారన్నారు. వైద్య ఖర్చులకు కూడా ప్రతి అర్చకునికి 3 లక్షల రూపాయలు, రిటైర్మెంట్‌కు 4లక్షల రూపాయల గ్రాడ్యుటీ అందించడానికి ప్రభుత్వం సిద్ధమైం దన్నారు. జీఓ 577 ప్రకారంగా 600 కుటుం బాలకు 2015 ప్రకారంగా అర్చక ఉద్యోగులకు ఐపి ఎఫ్ స్కేంలను వర్తింప జేస్తు వేతన సవరణ చట్టాన్ని సెక్షన్ 65అ ద్వారా జీఓ విడుదల చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్చకులకు ధూప దీప నైవేద్య పథకం క్రింద 3000ల దేవాలయాలను ఎంపిక చేశారని తెలిపారు.

వచ్చే మార్చి నెల నుండి జీఓ నెం 249 ప్రకారంగా నెలకు 6000 చొప్పున వేతనం అందించడానికి ప్రభుత్వం సిద్దమైందని తెలిపారు. హైదరాబాద్ సిటీలో అనేకమైన ప్రైవెట్ దేవాలయాల్లో ప్రవేట్ ట్రస్ట్‌లో అందరూ కూడా పని చేస్తున్న అర్చకులను వేధింపులకు గురి చేస్తూన్నారని, ప్రవేట్ ట్రస్ట్‌లపై చర్య తీసుకో వాల్సిన అవసరం దేవాదాయ శాఖ అధికారులపై ఉందని ఉపేంద్ర స్పష్టం చేశారు. సెక్షన్ 43 క్రింద వెంటనే దేవాదాయ శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా మని కొండ శివాలయంలో అర్చకులను వేధింపులకు గురిచేసి తొలగించడం అన్యాయమని... దీనిపై తెలంగాణ అర్చక సమాఖ్య తరపున లోకాయుక్తకు పిర్యాదు చేస్తామని గంగు ఉపేంద్ర శర్మ తెలిపారు.

ఎఫ్ఆర్‌డీఐ బిల్లును రద్దు చేయాలి

హిమాయత్‌నగర్, జనవరి 03, మనం న్యూస్: బుధవారం ఏఐటియుసి కార్యాలయం ఎస్.ఎన్.రెడ్డి భవన్‌లో వి.యస్.బోస్ అధ్యక్షతన రిటైర్డ్ ఇండిస్ట్రియల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(రివ్వా) ఆధ్వర్యంలో ఎఫ్ఆర్‌డిఐ బిల్లుపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి బి.రాంబాబు మాట్లాడుతూ బిల్లు విషయంలో ప్రభుత్వం ప్రజలకు నిజాలు చెప్పకుండా మోసం చేస్తున్నదని చెప్పారు. బిల్లులోని 49, 52 మరియు 53 క్లాజులు డిపాజిటర్ల హక్కులు హరించేవిగా ఉన్నాయని, ప్రమాదకరమైనవని పేర్కొన్నారు. బ్యాంకు రుణాలు ఎగ్గొట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా ఇప్పుడు కొత్తగా''ఎఫ్ఆర్‌డిఐ'' చట్టం తేవటంలో కుట్ర ఉన్నదని అన్నారు. బ్యాంకు రుణాలు ఎగ్గొట్టినవారే పార్లమెంటులో ఉన్నారని వారు ఏ రకంగా ఈ బిల్లును వ్యతిరేకిస్తారో వేచి చూడాలని అన్నారు. పాలకులే బ్యాంకు దోషులుగా ఉన్న విచిత్ర పరిస్థితి నేటి సమాజంలో నెలకొన్నదని వివరించారు. పారిశ్రామిక వేత్తలు బ్యాంకులకు ఎగనామం పెట్టిన డబ్బులు సుమారు 10లక్షల కోట్లు. బ్యాంకులలో వివిధ రంగాల ప్రజలు దాచుకున్న డబ్బులు 96లక్షల కోట్లు, ఎఫ్ఆర్‌డిఐ చట్టం తెస్తారనే ప్రచారంతో ప్రజలు భయభ్రాంతులై సుమారు 25లక్షల కోట్ల డిపాజిట్లు విరమించుకున్నట్లు తెలిపారు. ఆర్థిక విశ్లేషకులు శ్రీ డి.పాపారావు మాట్లాడుతూ ప్రపంచంలో 2008 సంవత్సరంలో వచ్చిన ఆర్థిక సంక్షోభం ఇంకా కొనసాగుతూనే ఉన్నదని దాని నుంచి బయటపడే పరిస్థితి లేక పెట్టుబడి దారులు అనేకమార్గాలు వెతుకుతున్నారని చెప్పారు. జి20 దేశాలు సమావేశమై బ్యాంకింగ్ వ్యవస్థలో డిపాజిటర్ల డబ్బును ''బెయిల్ ఇన్ క్లాజ్'' ద్వారా బ్యాంకు నష్టాలు పూడ్చుకోవాలని అన్నారు. దానిలో భాగంగానే ప్రస్తుత ఎఫ్ఆర్‌డిఐ చట్టం ప్రభుత్వం తీసుకొస్తుందని తెలియజేశారు. ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్ రావు మాట్లాడుతూ బ్యాంకు డిపాజిటర్ల హక్కులు కాపాడటానికి ఏఐటియుసి ముందుండి పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బలరాం, డి.దామోదర్ రెడ్డి, బాలభాస్కర్ రావు, ఎస్.శంకర్‌రావు, పి.సత్యనారాయణ, యం.డి. యూసుఫ్, జానకి రాములు తదితరులు ప్గొన్నారు.



బీజేపీ జాతీయ కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గీయులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే కె. లక్ష్మణ్‌తో కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

చిల్కానగర్‌లో పొంగుతున్న డ్రైనేజీ

ఉప్పల్ జోన్, జనవరి 3 (మనం న్యూస్) : చిల్కానగర్ అంబే ద్కర్ చౌరస్తా వద్ద గత కొంతకాలంగా డ్రైనేజీ నీరును పొంగుతున్నా, చిల్కానగర్ మెయిన్‌రోడ్డులో డ్రైనేజీ పొంగుతున్నా కాని సంబంధిత జీహెచ్ఎంసి అధికారులు స్పందించక పోవడం శోచనీయమని టీ మాస్ ఫోరమ్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత జీహెచ్ఎంసి అధికారులు సమస్యను పరిష్కరించాలని లేని ఎడల ఈ నెల 17, 18న చిల్కానగర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున రిలే నిరహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఏరియా కమిటి టిమాస్ అధ్యక్షుడు అంతస్తుల అశోక్, కన్వీనర్ సుద్ద స్వామి, స్టీరింగా కమిటి నాయకులు, మారపాక సాయిలు, బి.లక్ష్మ ణ్, బల్‌రామ్, రాము గౌడ్, చోటెమియా, నర్సింగ్‌రావు, రాంచందర్, అశోక్ చారి,గోనే అంజయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

బాలానగర్, జనవరి 3, మనం న్యూస్ : ఫతేనగర్ డివిజన్ కార్పొ రేటర్ పండాల సతీష్ గౌడ్ సమతానగర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రాజు, పంచశీల శ్రీను, వార్డు కమిటీ సభ్యులు నర్సింహ, కన్నయ్య, రాజేందర్, కృష్ణ, పి.సాయినాథ్ గౌడ్, సురేందర్‌నాయుడు, అంకుల రామకృష్ణపటేల్, బిగాది, వెంకటేశ్వర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ కమిషన్ సభ్యుడిగా సురేందర్ సింగ్

అమీర్‌పేట, జనవరి 3, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర తొలి మైనారిటీ కమిషన్ సభ్యునిగా అమీర్‌పేట డివిజన్‌కు చెందిన టీఆర్ఎస్ నాయకులు సర్దార్ సురేందర్ సింగ్ నియమితులయ్యారు. బుధవారం జారీ చేసిన జీఓలో ఆయన పేరును ప్రభుత్వం వెల్లడించింది. సనత్‌నగర్ నియోజకవర్గానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సురేందర్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సురేందర్ సింగ్ మాట్లాడుతూ తనకు మైనారిటీ కమిషన్ సభ్యునిగా బాధ్యత దక్కడంలో సహకరించిన ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, కరీంనగర్ మేయర్ రవీందర్ సింగ్, టిఆర్ఎస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ దండె విఠల్, నగర డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

గచ్చిబౌలి, జనవరి 3, మనం న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం ఖాజాగూడ తెరాస పార్టీ కార్యాల యం లో బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు గచ్చిబౌలి డివిజన్ కార్పొరే టర్ కొమిరిశెట్టి సాయిబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిస్టర్ వసంత, తులసి, శ్రీనివాస్, రాం గోపాల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ కొత్తకుర్మ మంగమ్మ

తుర్కయాంజాల్,జనవరి 03, మనం న్యూస్: గ్రామంలో మౌళిక వసతుల కల్ప నకు కృషి చేస్తానని తుర్కయాంజాల్ స ర్పంచ్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ అన్నారు. బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కయాంజాల్ గ్రామ పంచా యితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ కొత్తకుర్మ మంగమ్మ అధ్యక్షతన గ్రామ సభ ను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పంచా యితీ కార్యదర్శి తేజేసింగ్ నాయక్ గ్రామ ఆదాయ, వ్యయాలను చదివి వినిపిం చారు. మంగమ్మ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల ను పరిష్కరిస్తానని అన్నారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్ర త పాటించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని ఆమె సూచిం చారు. బహిరంగ మల మూత్రవిసర్జన చేయడం వల్ల రోగాలు వ్యాప్తి చెందుతాయ ని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వాడాలని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని , వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆమె గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెవుల దశరథ, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తకుర్మ శివకుమార్ పాల్గొన్నారు.

పథకాలు కార్మికులకు అందేలా చేయండి

ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

ఉప్పల్ జోన్,జనవరి 3 (మనం న్యూస్) : అసంఘటిత కార్మికులను సంఘటితం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు వారికి అందేలా చూడాలని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభా కర్ అన్నారు. భారతీయ మజ్దూర్ మోర్చా ఉప్పల్ నియోజకవర్గం సమావేశం నియోజకవర్గం కన్వీనర్ గోనే అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను అంతా ఏకం చేసి ప్రభుత్వ పథకాలు వారికి అందేల ఆ కృషి చేస్తూ భారతీయ మజ్దూర్ సంఘాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా మార్నేని ఫణిందర్ మాట్లాడుతూ మజ్దూర్ మోర్చా అన్ని డివిజన్ కమిటీలు వేసి నియోజకవర్గంలో మరింత అభివృద్ది చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మార్నేని ఫణిందర్, మజ్దూర్ మోర్చా రాష్ట్ర నాయకుడు ధర్మారెడ్డి, బుచ్చిరెడ్డి ,కొండల్‌రావు, శివ, నారాయణ , వెంకటేష్, సాయి, సతీశ్, శ్రీనువాసు, అదమ్ తదితరులు పాల్గొన్నారు.



భారతీయ మజ్దూర్ మోర్చా ఉప్పల్ నియోజకవర్గం సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ తదితరుల దృశ్యం

ఫెన్సింగ్ సెలెక్షన్ ట్రయల్స్

హైదరాబాద్: అండర్–20 పురుషులు, మహిళల జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే జట్టు ఎంపిక కోసం తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తోంది. సెలెక్షన్ ట్రయల్స్ గురు, శుక్రవారాల్లో (2018 జనవరి 4, 5 తేదీల్లో) రంగారెడ్డి జిల్లా షామీర్‌పేట్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ఈ సెలెక్షన్ ట్రయల్స్ జరగనున్నాయి. అసక్తిగల ప్లేయర్స్ ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్, 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఉదయం 9 గంటలకు సాట్స్ ఫెన్సింగ్ కోచ్ డి. భవాని ప్రసాద్‌కు (సెల్ నంబర్ 90419 80699) రిపోర్ట్ చేయాలి. పైన చెప్పిన ఫెన్సింగ్ పోటీలు ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు బెంగళూరులో జరగనున్నాయి.



స్పోర్ట్స్ రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ బుధవారం ఎల్‌బీ స్టేడియంలోని తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ భవన్‌లో క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రంగారావ్, కార్యదర్శి ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్ తదితరులు ఉన్నారు.

అజీం ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం

దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్: సమాజ అభ్యున్నతికి కీలకమైన విద్య, సామాజిక అభివృద్ధి మొదలైన అంశాల మెరుగుకోసం పరితపించే నూతన పట్టభద్రులు మరియు కొన్ని సంవత్సరాల వృత్తి నైపుణ్యాల అనుభవాన్ని కలిగిన పట్టభద్రులను అజీం ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం తన రెండుసంవత్సరాల పూర్తీ కాల వ్యవధి కలిగిన (ఎంఏ. విద్య, ఎంఏ. సామాజిక అభివృద్ధి, ఎంఏ పౌర విధానాలు ప్రభుత్వ పాలన) మరియు ఒక సంవత్సరం పూర్తీ కాల వ్యవధి కలిగిన (ఎల్ఎల్ఎం, సామాజిక అభివృద్ధి మరియు న్యాయశాస్త్రం) కోర్సులకై దరఖాస్తులను అహ్వానిస్తోంది. భారతదేశంలో విద్య మరియు సామాజిక అంశాలలో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా సమర్థవంతమైన, అంకిత భావం కలిగిన అధినాయకులను తయారుచేయడమే ఈ కోర్స్‌ల ఉద్దేశం. విశ్వవిద్యాలయం యొక్క విలక్షణమైన మరి యు ప్రత్యేకమైన అభ్యసనానుభావాల ద్వారా మీరు ఎంచు కొన్న కోర్స్ పాఠ్యప్రణాళిక సమగ్ర అవగానానాను ఏర్పరుస్తు ంది. దాదాపు 100 కంటే ఎక్కువగా ఇంటర్ డిసిప్లినరీ మరి యు ఇతివృత్త ప్రాతిపాదికన ఐచ్చికాంశాలు, అన్నిటికీ మించి మీ కోర్స్‌ని మీరే నిర్మించుకోగల అవకాశం ఇండిపెండెంట్ స్టడీ ద్వారా లభిస్తుంది. పలు మార్లు నిర్వహించే పర్యట నలు, క్షేత్ర స్థాయిలో పరిశోధనలు, శిక్షణా అవకాశాలను కల్గించడం, స్వతంత్రంగా ప్రాజెక్టు పనులను ప్రోత్సహిం చడం లాంటి ప్రయోగాలతో సమ్మిళితం చేసిన అభ్యసనాను భావాలను ప్రతివారం అందిస్తారు. ఇవే కాకు ండా కళలు, సంగీతం, సినిమా, సాహిత్యం మొదలగు అంశా ల్లో అను బంధ కోర్స్‌లు ఉంటాయి. అలాగే కార్యశాల (వర్క్ షాప్) సమావేశాలు, నిపుణులతో ఉపన్యాసాలు మొదలగు కార్య క్రమాల ద్వారా కూడా ఒక విలక్షణమైన అభ్యసనా అవకాశా లను కల్పిస్తారు. తల్లిదండ్రుల ఆదాయం, కులం మరియు లింగభేదం ఆధారంగా బడుగు మరియు అణ గారిన వర్గాల నుండి వచ్చే విద్యార్థులకు బాసటగా నిలవ డానికి ఈ విశ్వ విద్యాలయం తగినంత నిబద్ధతను కలిగి ఉంది. అవసరమైన వారికి పూర్తీగా లేదా పాక్షికంగా ఉపకార వేతనాలను అందించి ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తుంది.

శారా ఖాన్‌కు శాట్స్ చైర్మన్ అభినందన



హైదదరాబాద్: ఇండియా తైక్వాండో ఫెడరేషన్ వారి అధ్వర్యంలో డిసెంబర్ 29 నుండి 31 వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, బిలాస్పూర్ పట్టణంలో నిర్వహించిన 37వ నేషనల్ జూనియర్స్ తైక్వాండో చాంపియన్‌షిప్–2017లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కుమారి మసీరా శారా ఖాన్ (15 సంవత్సరాలు) స్వర్ణ పతకం గెలిచింది. ఈ చాంపియన్‌షిప్‌లో తొలిసారి తెలంగాణ రాష్ట్రం నుండి 63 – 68 కిలోల విభాగంలో ఆమె ప్రాతినిథ్యం వహించింది. గురువారం తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్) చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డిని శారా ఖాన్ చైర్మన్ కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా కుమారి మసీరా శారా ఖాన్‌ను వారు అభినందించి ఘనంగా సన్మానించారు. త్వరలో జరగబోయే అంతర్జాతీయ తైక్వాండో పోటీలలో శారా ఖాన్ భారతదేశానికి ప్రాతినిథ్యం వహించబోతోంది.



మరోవైపు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వారి అధ్వర్యంలో డిసెంబర్ 20 నుండి 25 వరకు తెలంగాణ రాష్ట్రం, నల్గొండ పట్టణంలో నిర్వహించిన 63 వ నేషనల్ స్కూల్ గేమ్స్ తైక్వాండో చాంపియన్‌షిప్–2017లో రాష్ట్ర తైక్వాండో జట్టు ఆటగాళ్లు వివిధ విభాగాల్లో 3 వెండి, 5 కాంస్య పతకాలు సాధించారు. గురువారం ఈ బృందం కూడా శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డిని చైర్మన్ కార్యాలయంలో తమ పతకాలతో కలిశారు. వీరిని కూడా శాట్స్ చైర్మన్, ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు.

ఈ సందర్భంగా శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ తైక్వాండో క్రీడ వల్ల కేవలం శరీర సామార్థ్యం, సెల్ఫ్ డిఫెన్సు మాత్రమే కాక మనిషికి మానసిక ఉల్లాసం కూడా పెరిగి పట్టుదల, పోరాట పటిమలు కూడా చేకూరుతాయాని తద్వారా నాయకత్వ లక్షణాలు, సేవా గుణాలు అలవడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు యం. శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిబ్రవరి 09, 10, 11 తేదిలలో గచ్చిబౌలి స్టేడియంలో, జాతీయ స్థాయి సీఎం కప్ ఓపెన్ ఇన్విటేషన్ టోర్నమెంట్ నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. మరియు ఈ టోర్నమెంట్లో పలు రాష్ట్రాల నుండి 2000 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలిపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. రంగారావు, తెలంగాణ రాష్ట్రా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు యం.శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి, కే. సరొర్ణం, ఉమ్మడి కార్యదర్శి, డి.గణేష్, కోచ్ సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

63 వ నేషనల్ స్కూల్ గేమ్స్ తైక్వాండో చాంపియన్‌షిప్-2017 లో పతకాలు సాధించిన క్రీడాకారులు.

1) నందిశ్వర్ – 21–23 కిలోల విభాగం – వెండి పతకం.
2) హన్షిక సింగ్ – 24–26 కిలోల విభాగం –వెండి పతకం.
3) హిమాన్షు – +50 కిలోల విభాగం – వెండి పతకం.
4) శివ్ క్రిష్ – 25–27 కిలోల విభాగం – కాంస్య పతకం.
5) నైనా బాల్ – 18–20 కిలోల విభాగం – కాంస్య పతకం.
6) యస్.రమ్య – 22–24 కిలోల విభాగం – కాంస్య పతకం.
7) త్రిలోక్ – 32–35 కిలోల విభాగం – కాంస్య పతకం.
8) అక్షిత్ – 36–38 కిలోల విభాగం – కాంస్య పతకం.
9) సంతోష్ – –18 కిలోల విభాగం – కాంస్య పతకం.



తెలంగాణ జట్లకు రజతం

జాతీయ జూనియర్ ఫిస్ట్ బాల్ చాంపియన్‌షిప్

హైదరాబాద్: జాతీయ జూనియర్ ఫిస్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు చెందిన బాలబాలికల జట్లు రజత పతకాన్ని కైవసం చేసుకున్నాయి. బోడుప్పల్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో జరిగిన ఈ టోర్నీ ఫైనల్లో తెలంగాణ బాలుర జట్టు 5–11, 9–11తో తమిళనాడు చేతిలో, బాలికల జట్టు 7–11, 11–9, 8–11తో హిమాచల్‌ప్రదేశ్ జట్టు చేతిలో ఓటమిపాలయ్యాయి. టీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వేణుగోపాల చారి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిస్ట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కరమ్‌సింగ్ కూడా పాల్గొన్నారు. ఈ పోటీలు డిసెంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు జరిగాయి.



విన్‌షూర్‌ను ప్రవేశపెట్టిన అపోలో మ్యూనిచ్

హైదరాబాద్: కష్టమర్లకు మరింత విలువతో కూడిన సేవలు అందించడంలో భాగంగా అపోలో మ్యూనిచ్ హెల్త్ ఇన్సూరెన్స్ విప్లవాత్మక హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్ 'హెల్త్ వాలెట్'ను ప్రవేశపెట్టడం ద్వారా 'విన్‌షూర్' నూతన విభాగాన్ని సృష్టించింది. డబ్బుకు విలువ, సౌలభ్యం, గొప్ప సేవలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానంగా ఈ ఉత్పాదన రూపుదిద్దుకుంది. సాధారణ ఆరోగ్య బీమా పాలసీలు అందించని హాస్పిటలైజేషన్ మరియు ఓపీడీ వ్యయాలను ఇది కవర్ చేస్తుంది. అంతేగాకుండా పాలసీని తదుపరి సంవత్సరాల్లో కొనసాగించడాన్ని అందుబాటులో ఉంచుతుంది. కంపెనీ ప్రచారకర్తగా బాలీవుడ్ సెలెబ్రెటీ ఫర్హాన్ అఖ్తర్‌ను ప్రకటించడం విశేషం.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

మేడ్చల్, జనవరి 3, మనం న్యూస్: సావిత్రి బాయి పూలే 187 వజయంతి వేడుకలను బుధవారం మల్కాజిగిరి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలోని ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి జిల్లా ప్రజా పరిషత్తు పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయురాల్లు సావిత్రిబాయ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వారు మాటాడుతూ....150 ఏళ్ల క్రితం బాలికలు విద్య నేర్చుకోవడానికి అవకాశం లేదని, మహిళలు చదువుకోవడాన్ని నిషేధించారని తెలిపారు.

గౌతంనగర్‌లో...

అదే విధంగా గౌతంనగర్ డివిజన్‌లోని జ్యోతినగర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద లిల్లీ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి సావిత్రి బాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు అదే విధంగా మల్లికార్జున్‌నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయ్ పూలే జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలికలంతా బాగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు సావిత్రి బాయ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలలో చైతన్యం తీసుకు రావడానికి, సమాజంలో కుల వ్యవస్థను నిర్మూలించడానికి సావిత్రిబాయ్ పూలే చేసిన సేవలు ఎన లేనివని కొనియాడారు. సావిత్రిబాయి పూలే ఆమె భర్త జ్యోతిరావుపూలేఅడుగు జాడల్లో నడిచారని వెల్లడించారు.

కీసరలో

కీసర మండలకేంద్రంలో బుధవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సావిత్రి బాయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన, ఎమ్మెల్యే,సుధీర్ రెడ్డి,ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్ధన్ రెడ్డి.భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కారిణి సావిత్రిబాయి పూలే సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,అని స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి. ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆమె తన భర్తకు తోడునీడగా నడవడం మాత్రమే కాక, స్వయంగానే ఆమె సామాజిక విప్లవ మాతృమూర్తి. ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ గొప్ప సృజనశీలిగా స్ఫూర్తిదాయినిగా ఎదిగిన నాయకురాలు,అంతటి త్యాగమూర్తిని ఈరోజు స్మరించుకోవటం ఎంతో శుభదినం అని పీఆర్టీయుటీయు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి తెలిపారు.ఎంపిపి రామారం సుజాత,ఎంపీడీవో వినయ్ కుమార్, ఎమ్మార్వో సురేందర్,ఇవోపిఆర్డి యుగంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సప్పవెంకట్ రెడ్డి,ఎంపిటిసిలు రమేష్ గుప్తా,జంగయ్య యదవ్,మంచాల పెంటయ్య,సర్పంచ్ చినింగణి గణేష్,ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ గుప్తా,కీసర మండల తెరాస అధ్యక్షులుమోర రవికాంత్,పీఆర్టీయు సభ్యులు జనార్ధన్ రెడ్డి కీసర మండల యూనియన్ భూపాల్ రెడ్డి,శ్రీధర్,బాలశౌవ్ రెడ్డి,మల్లేష్, అశోక్,పిచ్చిరెడ్డి,వెంకటరత్నం రెడ్డి ,యాదగిరి, బాలకృష్ణ,తదితర ఉపాధ్యాయులు మరియు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాలాపూర్‌లో

సావిత్రిబాయి పూలే 187వ జయంతి సందర్భంగా బుధవారం బాలాపూర్ చౌరస్తాలో టీడీపీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్ల మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే చదువు తల్లి, భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని తెలిపారు. సమాజంలో స్త్రీలు చదువుకున్నప్పుడే వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఆ రోజుల్లో స్త్రీలు అంటే వంటింటి కుందేలు అని భావించే కాలంలో సావిత్రిబాయి పూలే సమాజానికి సేవలు అందించి వాళ్ళ చదువుల గురించి కృషిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష నిర్మూలన సమితి జిల్లా నాయకులు దాసరిబాబు, మీర్‌పేట్ మున్సిపాలిటి అధ్యక్షుడు ముత్యాల వాసుసాగర్, సుందరమేయ్యి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాళ్ళ దినోత్సవంగా ప్రకటించాలని తెలంగాణ బీఎస్పీ ప్రధాన కార్యదర్శి ఇబ్రాం శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బాలాపూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మహేశ్వరం నియోజకవర్గ బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే అణగారిన వర్గాల విద్యాకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానాయకురాలు అని కొనియాడారు. ముఖ్యంగా స్త్రీ అభ్యున్నతికి పాటుపడిన మాతృమూర్తి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరనియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నితిన్ కిషోర్, ఈ.సంజీవ, ఐ.సుధాకర్, గడ్డం శ్రీనివాస్, ఐ.జగన్, మల్లేల దర్శన్, అగ్గాల దర్శన్, యస్.విజయ్, ఐ.ప్రవీన్, ఐ. రవీందర్, ఎర్ర శ్రీనివాస్, సాయి, వేణు, శివ, బలవంత్ ఇతర బీఎస్పీ నాయకులు పల్గొన్నారు.

వనస్థలిపురంలో

సావిత్రిబాయి పూలే గొప్ప సంగసంస్కర్త అని బీఎన్‌రెడ్డి కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న అన్నారు. బుధవారం సావిత్రిబాయిపూలే 187వ జయంతి సందర్భంగా సహారా ఎస్టేట్‌లో గల పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్‌జీఓస్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్‌చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మంచి గొప్ప సంగసంస్కర్త అనీ, రచయిత అని, నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన వ్యక్తి అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ జాగృతి కన్వీనర్ సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానీ భాష, ఉపాధ్యాయులు శివరంజిని, రోహిని తదితరులు పాల్గొన్నారు.

బంట్వారంలో

బంట్వారం ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుదర్శన్ మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యా యురాలు, చదువుల తల్లి ఆనాటి అనేక దురాచారాలకు దుర్మార్గాలకు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరనారి. ఆమె 3 జనవరి 1831 నాడు జన్మించడం జరిగింది. కుల మత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని, ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి భర్తతో కలిసి 1848 జనవరి 1వ తేదిన పూణె లో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించారు. అన్ని కష్టాల మధ్య విద్యను నేర్చుకొని స్త్రీలకు చదువు నేర్పించాలని పాటు పడిన ధీరనారి గురించి గొప్పగా కొనియాడారు. సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందయ్య, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

బంట్వారం

జనవరి 3 సావిత్రిభాయి పూలె జయంతిని పురస్కరించుకొని స్వేరోస్ మండల శాఖ బంట్వారం ఆధ్వర్యంలో చదువుల తల్లి, జ్ఞానజ్యోతి సావిత్రిబాయి పూలె గారి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరోజ్ బంట్వారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ సావిత్రీబాయి సేవలను కొనియాడడం జరిగింది. నేటి సమాజం సావిత్రిబాయి పూలె గారిని ఆదర్శంగా తీసుకుని నడవాలని తెలిపారు. స్వేరోజ్ ప్రధాన లక్ష్యం జ్ఞాన సమాజాన్ని నిర్మించడం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరోజ్ సభ్యులు, గ్రామంలోని యువకులు పాల్గొన్నారు.

దోమలో

దోమ మండల పరిధిలో టిమాస్ ఫోరం ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త సావిత్రీ భాయి 187వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా టి మాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్లు నర్సింలు, వెంకటరాములు, టిమాస ఫోరం నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, మహేష్, పవన్ కుమార్‌లు మాట్లాడుతూ బాల్యంలోనే చదువు నేర్చుకొని ఆనాడు మహిళలకు చదువు వద్దు అన్నా కూడా తాను నేర్చుకొని తన తోటి మహిళలకు చదువు నేర్పిన చదువుల తల్లి అయిన దినోత్సవంగా ప్రకటించాలని వారు అన్నారు.


మల్కాజిగిరి ప్రభుత్వ పాఠశాలలో



గౌతంనగర్‌లో


వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ


వేడుకలను నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు


వేడుకలలో పాల్గొన్న బీఎస్పీ నాయకులు


పూలమాలలు వేస్తున్న కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న


సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్


కైరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బుధవారం సెక్రటేరియట్‌లో తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో 3వ ప్రపంచ కైట్ ఫెస్టివల్ - 2018, మొదటి ప్రపంచ స్వీట్ ఫెస్టివల్ గురించి జరిగిన ప్రెస్‌మీట్‌లో సాంస్కృతిక మంత్రి అజ్మీరా చందులాల్, ఐఎఎస్ వెంకటేషం పాల్గొని పోస్టర్‌ను విడుదల చేశారు.








జలమండలిలో మీటర్ రీడర్లకు శిక్షణ



హైదరాబాద్ సిటీ, జనవరి 3(మనం న్యూస్): జలమండలి ఔట్‌సోర్సింగ్ మీటర్ రీడర్లకు నగదు రహిత లావాదేవీలు, స్వైపింగ్ యంత్రాల వినియోగంపై బుధవారం జలమండలి ప్రధాన కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డైరెక్టర్ బి.విజయ్‌కుమార్‌రెడ్డి వినియోగదారుల ఇంటివద్దే నగదు రహిత లావాదేవీలు చేపట్టడం, స్వైపింగ్ యంత్రాలు ఏ విధంగా వినియోగించాలనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఓఎస్డీ ఎస్. ఆనంద్ స్వరూప్‌లతో పాటు ఓ అండ్ ఎమ్ జీఎంలే. మీటర్ రీడర్లు పాల్గొన్నారు.



బుధవారం బషీర్‌బాగ్‌లో టెక్నాలజీ ఫూజిన్ కంట్రోల్ కమాండ్ మరియు కంట్రోల్ సెంటర్ సెక్యూరిటీని ప్రారంభించిన డీజీపీ మహేందర్ రెడ్డి



ఫ్యామిలీ ప్లానింగ్ చేయించుకుంటే ప్రభుత్వ నజరానా



హైదరాబాద్, జనవరి 3(మనం న్యూస్): వైద్య ఆరోగ్యశాఖ ద్వారా స్టేట్ పాపులేషన్ పాలసీ కింద అమలు పర్చే పలు కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కలిపించాలని బుధవారం హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ నిఖిల కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిపారు. ఈసందర్భంగా జేసి నిఖిల మాట్లాడుతూ వైద్యశాఖ ఆధ్వర్యంలో ఇండిమినిటి స్కీమ్ పై ఏర్పాటైన జిల్లా కమిటీ సమావేశంలో ఆధికారులకు సూచనలు ఇచ్చారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుంటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు (టుబెక్టమీ, వెసెక్టమీ) నిర్వహించినప్పుడు చేయించుకున్న వారు పలు కారణాలతో ఆసయంలో మృతి చెందితే ఇండిమినిటీ పథకం క్రింద రూ 2 లక్షల రూపాయలు, శస్త్ర చికిత్స నిర్వహించన వారం తరువాత నుండి నెలరోజుల లోపు మృతి చెందితే 50 వేల రూపాయలు, ఆపరేషన్ ఫెయిల్ అయితే 30 వేల రూపాయలు, ఆపరేషన్ కారణంగా ఇతరత్రా అనారోగ్య సమస్యలు ఏర్పడితే 25 వేల రూపాయలు నష్ట పరహారాన్ని అందించేందుకు వీలుగా ప్రభుత్వం నిబంధనలను రూపొందించిందన్నారు. ఇందుకనుగుణంగా ఆయా జిల్లా కమిటిల ద్వారా పిఫారసు చేసే ప్రతిపాదనలను రాష్ట్ర స్థాయి కమిటీలో ఆమోదించి పరిహారాన్ని అందజేస్తారన్నారు. ఇంతటి ముఖ్యమైన పథకం గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ స్కీ మ్ పై తగు అవగాహన కలిపించాల్సిందిగా సూచించారు. ఈక మిటీ విధి విదానాలపై పూర్తిస్థాయి ఆచరణ విధానాన్ని సత్వరమే తనకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ పద్మజ, మాట్లాడుతూ 2013 సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కమిటీలో అదనపు డిఎంహెచ్ఓ మెంబర్, కన్వీనర్ గాను, జిల్లా ఫ్యామిలీ ప్లానింగ్ ఆఫీసర్ తదితరులు సభ్యులుగా ఉంటారని వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంవత్సరానికి దాదాపు 2వేల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో అదనపు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సరళకుమారి. సభ్యులు డాక్టర్ మహాలక్ష్మి, డాక్టర్ శ్రీదర్, అడ్వకేటు శ్రీనివాస్ పాల్గొన్నారు.